

రంజాన్ వేళలు
ఇఫ్తార్ 6:29 (గురువారం సాయంత్రం)
సహర్ 5:00 (శుక్రవారం ఉదయం)

- ఆరు గ్యారంటీలపైనే కేటాయింపులు
- స్వశక్తి సంఘాల మహిళలకు చీరలు
- చేనేత రంగానికి రూ.371 కోట్ల ప్రతిపాదనలు
- అంగన్‌వాడీల్లో కొలువులకు గ్రీన్ సిగ్నల్
- వేములవాడ ఆలయ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి
- వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం.. పర్యాటకంపై ఆశలు
- అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్లకు మోక్షం
- బడ్జెట్‌పై జిల్లాలో మిశ్రమ స్పందన

# నేతన్నలకు నిరాశే..



(ఆంధ్రజ్యోతి సిరిసిల్ల)

తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తొలి బడ్జెట్ ఓట్ ఆన్ అకౌంట్‌గా ప్రవేశపెట్టిన ప్రభుత్వం ఈసారి 2025-26 బడ్జెట్ కొత్త సంక్షేమ పథకాలకు దారులు వేస్తుందని భావించినా నిరాశే మిగిలింది. ప్రస్తుతం ప్రభుత్వం కొనసాగిస్తున్న పథకాలే సంబంధించిన కేటాయింపులు మినహా భవిష్యత్తులో చేపట్టే కార్యక్రమాల ప్రస్తావన లేకపోవడంతో జిల్లా ప్రజలు నిరాశ చెందారు. బుధవారం డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ రాజన్న సిరిసిల్ల జిల్లాలో మిశ్రమ స్పందననే కలిగించింది. బడ్జెట్ జనరంజకంగా ఉందని కాంగ్రెస్ పక్షం, బీఆర్ఎస్, ఇతర పార్టీల నాయకులు అసంతృప్తినే వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చి అమలు చేస్తున్నా పథకాలపైనే కేటాయింపులు సాగాయి. కొత్త పథకాలు కొత్త ఉత్సాహాన్ని నింపలేక పోయిందనే విమర్శలు వచ్చాయి.

## వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి వేగవంతం...

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి ప్రభుత్వం ఇప్పటికే శ్రీకారం చుట్టింది. స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇతర మంత్రులు పనులకు శంకుస్థాపనలు చేశారు. బడ్జెట్‌లో వేములవాడ అభివృద్ధికి రూ.100 కోట్లు మంజూరు చేసినట్లు ప్రస్తావించారు. అందుకు సంబంధించిన పనులు త్వరగా పూర్తి చేస్తున్నట్లు వెల్లడించారు. దేవాదాయ శాఖకు రూ.190 కోట్లు బడ్జెట్‌లో ప్రతిపాదించారు. ఈమేరకు మరికొన్ని నిధులు దేవాలయానికి కేటాయిస్తారని భావిస్తున్నారు.



## నేతన్నలకు నిరాశే...

కేంద్ర ప్రభుత్వం మెగా పవర్‌లూం క్లస్టర్‌ను ప్రతి బడ్జెట్లలో ఊరించి వెక్కిరిస్తుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సిరిసిల్లను టెక్స్‌టైల్ జోన్‌గా మార్చే ప్రతిపాదనలు రూపొందించినా పెండింగ్‌లోనే ఉండిపోయాయి. కాంగ్రెస్ ప్రభుత్వం మరమగ్గాల పరిశ్రమపై దృష్టిపెడుతుందని సిరిసిల్ల వస్త్ర పారిశ్రామికులు, కార్మికులు ఎంతో అశగా ఎదురు చూశారు. రాష్ట్ర బడ్జెట్‌లోనూ నిధుల కేటాయింపు చేయలేదు. గత ప్రభుత్వ హయాంలో అందించిన ప్రభుత్వ ఆర్డర్లను నిలిపివేసిన సందర్భంలో గత సంవత్సరం కొనసాగిన ఆందోళనల ఫలితంగా మళ్లీ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు చేయూతను ఇవ్వడం మొదలైంది. అందులో భాగంగా చేపట్టిన కార్యక్రమాలను బడ్జెట్‌లో ప్రస్తావించారు. చేనేత మరమగ్గాల కార్మికుల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి కోసం తెలంగాణ చేనేత అభయ హస్తం పథకాన్ని అమల్లోకి తెచ్చింది. నేతన్న పొదుపు, తెలంగాణ నేతన్న భద్రత, నేతన్నకు భరోసా, కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. మరమగ్గాల కార్మికుల బకాయిలు పడ్డ పది శాతం నూలు సబ్సిడీ రూ 37.49 కోట్లు విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. నేత కార్మికుల కోసం వేములవాడలో రూ.50 కోట్ల కార్పస్ ఫండ్‌తో యారన్ డిపో ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో స్వశక్తి సంఘాల్లో ఉన్న 64.7 లక్షల మంది సభ్యులకు యేటా రెండు చీరలు ఇవ్వాలని నిర్ణయించామని వాటి ఉత్పత్తి బాధ్యత నేతన్నలకు అప్పగించాలని నిర్ణయించడంతో పాటు బడ్జెట్‌లో రూ 371 కోట్లు ప్రతిపాదించినట్లు పేర్కొన్నారు.

## డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి నిధులు..

గత ప్రభుత్వం ఐదేండ్ల పాటు నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇస్తామని ఆశలు రేకెత్తించి నిరాశ మిగిల్చిందని పేర్కొన్నారు. అసంపూర్తిగా నిలిచిపోయిన గృహాలకు నిధులు కేటాయించి అందుబాటులోకి తెస్తామని పేర్కొన్నారు. దీని ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో 702 ఇండ్లు నిర్మాణ దశలో ఆగిపోయాయి. ఈ ఇండ్లకు మోక్షం కలుగుతుందని భావిస్తున్నారు. దీంతో పాటు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ప్రతి నియోజకవర్గానికి కేటాయించిన 3500ఇండ్లు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

## సంక్షేమ పథకాలకు నిధుల కేటాయింపులు

ప్రభుత్వం అభయహస్తంలో భాగంగా మహాలక్ష్మీ, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, ఫించన్లు, రేషన్ కార్డులపైనా ప్రత్యేక దృష్టి పెట్టారు. మహాలక్ష్మి పథకంలో గ్యాస్ సిలిండర్లు రూ 500లకే పంపిణీ, గృహజ్యోతి 200 యూనిట్ల విద్యుత్ మినహాయింపు, రాజీవ్ ఆరోగ్యశ్రీ రూ.5 లక్షల నుంచి పది లక్షలకు పెంపు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు కూలీ సంక్షేమం, సన్నవడ్లకు బోనస్‌లతో పాటు భూభారతితో భూ సమస్యల పరిష్కారం వంటివి ప్రస్తావించారు. విద్యారంగంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ల ఏర్పాటును ప్రస్తావించారు. విద్యారంగంతో పాటు మహిళ సంక్షేమంపై దృష్టి పెట్టారు. డిగ్రీ విద్యార్థులకు బ్యాంకింగ్, ఫైనాన్స్ సర్వీస్, ఇన్సూరెన్స్ ట్రైనింగ్ కోర్సులు కూడా అందించడానికి కాలేజీల ఎంపికపై పేర్కొన్నారు. అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్‌లు, డిజిటల్ ఉపాధి కేంద్రాలు, ఏర్పాటు చేయనున్నారు. ఇందిరా మహిళ శక్తి ద్వారా స్వశక్తి సంఘాలకు అందిస్తున్న ప్రోత్సాహాలే కాకుండా వ్యాపార రంగాల్లో మినీ గోదాములు, రైస్‌మిల్లులు, ఏర్పాటుకు ఊతమిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు బీమా సౌకర్యం, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల నిర్వహణలు అన్ని రంగాల్లో మహిళలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొనడంతో పాటు మహిళ శిశు సంక్షేమ శాఖకు రూ 2862 కోట్లు ప్రతిపాదించారు.

## అంగన్‌వాడీల్లో పోస్టుల భర్తీకి ఆదేశాలు..

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న టీచర్లు, సహాయకుల పోస్టులను భర్తీకి ఆదేశాలు జారీ చేసినట్లుగా పేర్కొన్నారు. జిల్లాలో 43 టీచర్లు, 174 ఆయాల పోస్టుల ఖాళీలు భర్తీ కానున్నాయి. దీంతో పాటు త్వరలోనే గ్రూప్ 1, గ్రూప్ 2, ....

మిగతా 8లో

## ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్..

### - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉన్నదని వేములవాడ శాసనసభ్యుడు, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం అసెంబ్లీలో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌పై స్పందిస్తూ అనవసర హంగామా లేకుండా కేవలం వాస్తవికతకు అద్దం పట్టేలా బడ్జెట్ రూపొందించారన్నారు. పేదలు, రైతులు, మహిళలు, దళిత, బడుగు, బలహీన, మైనార్టీ వర్గాలను సంతృప్తిపరిచే విధంగా బడ్జెట్ ఉందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. దార్శనికతకు ఈ బడ్జెట్ అద్దం పడుతున్నదన్నారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ 3 లక్షల 4వేల 965కోట్లు కాగా, రెవెన్యూ వ్యయం 2లక్షల 26 వేల 982 కోట్లు, మూలధన వ్యయం 36వేల 504కోట్లుగా ఉందని తెలిపారు. తెలంగాణ భవిష్యత్తుకు మరింత గట్టి పునాదులు వేసేలా చర్యలు ఉంటాయని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడమే ధ్యేయంగా ఈ బడ్జెట్ రూపొందించారని తెలిపారు. వచ్చే పదేళ్లలో తెలంగాణ ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కంకణం కట్టుకున్నారని, తెలంగాణ రైజింగ్ 2050 ప్రణాళిక విజయవంతం అయ్యే దిశగా ఈ బడ్జెట్ అడుగులు వేసిందన్నారు. గత ఏడాదితో పోల్చితే తెలంగాణ వృద్ధిరేటు 10.1శాతంగా నమోదు అయిందని, దేశ వృద్ధిరేటు కంటే ఇది ఎక్కువని, తెలంగాణ తలసరి ఆదాయం 3,79,751 రూపాయలని, దేశ తలసరి ఆదాయం కంటే ఇది 1.8రేట్లు అధికంగా ఉందన్నారు. సేవారంగం 66.04 శాతం ఉండడం తెలంగాణపారిశ్రామిక అభివృద్ధికి నిదర్శనమని, వ్యవసాయ అనుబంధ రంగాలు 17.03శాతం ఉంటూ దాదాపు 42.07శాతంమంది ఉపాధి పొందుతున్నారన్నారు. ఆర్టీసీ ఉచిత ప్రయాణం వల్ల ఆడబిడ్డలకు 5005 కోట్ల లబ్ధి జరిగిందని ఇప్పటి వరకు 149.63 కోట్ల మహిళలు ఉచిత ప్రయాణం చేశారని తద్వారా ఆర్టీసీ ఆక్యుపెన్సీ రేషియో 94 శాతానికి పెరిగిందని పేర్కొన్నారు. 500 రూపాయల గ్యాస్ సిలిండర్ అందజేస్తున్నామని ఇందుకోసం ఇప్పటివరకు 433 కోట్లు ఖర్చు చేశామని, 200యూనిట్ల ఉచిత విద్యుత్‌ను 50లక్షల కుటుంబాలకు అందజేస్తూ దాని కోసం 1775.15 కోట్లు విద్యుత్ సంస్థలకు ప్రభుత్వం చెల్లించిందన్నారు. 22,500 కోట్ల వేగంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతోందని, రాష్ట్రవ్యాప్తంగా 4లక్షల 50వేల ఇల్లు నిర్మిస్తామని తెలిపారు. రాష్ట్రంలో 2లక్షల వరకు రుణమాఫీ చేశామని తద్వారా 25.35 లక్షల మంది రైతులకు 20 వేల 616 కోట్ల రుణమాఫీ జరిగిందని తెలిపారు. రైతు భరోసా సహాయాన్ని ఎకరానికి 12 వేల కోట్లు పెంచి ఇందుకోసం 18 వేల కోట్ల బడ్జెట్‌ను కేటాయించామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమిలేని రైతు కూలీలకు ఏడాదికి 12,000 చెల్లిస్తున్నామన్నారు. సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ చెల్లించి ఇప్పటివరకు 1206 కోట్ల రూపాయలను రైతు ఖాతాల్లోకి మళ్లించామని ఆది శ్రీనివాస్ తెలిపారు.

## డబుల్ బెడ్‌రూంలను స్వాధీనం చేసుకున్న అధికారులు

ఇల్లంతకుంట, మార్చి 19 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో పంపిణీ కాక ముందే లబ్ధిదారులు డబుల్‌బెడ్‌రూం ఇళ్లలోకి వెళ్లగా అధికారులు తిరిగి స్వాధీనం చేసుకున్నారు. ఇల్లంతకుంటలో 40డబుల్‌బెడ్‌రూం ఇళ్లను నిర్మించి లబ్ధిదారుల ఎంపిక జరిగి రెండు సంవత్సరాలు గడిచినా పంపిణీ చేయకపోవడంతో మంగళవారం పదిమంది లబ్ధిదారులు తాళాలు పగలగొట్టి సామగ్రిని పెట్టుకొని వచ్చారు. అప్రమత్తమైన రెవెన్యూ అధికారులు 163 సెక్షన్ అమలులో ఉంటుందని, ఎవరూ డబుల్‌బెడ్‌రూం ఇళ్ల వైపు వెళ్లినా చర్యలు తీసుకుంటామని ఆదేశాలు జారీచేశారు. బుధవారం ఉదయం నుంచే పోలీసులు బందోబస్తు నిర్వహించారు. తహసీల్దార్ ఫారూఖ్ మాట్లాడుతూ చట్టాన్ని ఎవరు అతిక్రమించవద్దన్నారు. డబుల్‌బెడ్‌రూం ఇళ్లలోకి వెళ్లినా వారివద్ద నుంచి తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

## క్షయరహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం..

ఎల్లారెడ్డిపేట, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): క్షయరహిత జిల్లా మార్చడమే లక్ష్యమని ఇండియా ఆర్గనైజేషన్ ప్రోగ్రాం జిల్లా అధికారి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంతోపాటు వెంకటాపూర్, కిషన్‌దాస్‌పేట, నారాయణపూర్, బండలింగంపల్లి, బొప్పాపూర్ గ్రామాల్లోని పీహెచ్‌సీలు, ఆరోగ్య ఉప కేంద్రాలను బుధవారం ఆయన సందర్శించారు. క్షయ వ్యాధి నివారణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ క్షయ వ్యాధిపై అవగాహన కల్పించుకుని నివారణకు కృషి చేయాలన్నారు. వైద్యాధికారి సరియాఅంజుం, ఎంవో, క్షయ వ్యాధి సూపర్‌వైజర్ మహిపాల్, పీహెచ్ సూపర్‌వైజర్ పద్మ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గర్భిణుల సమస్యలపై అవగాహన పెంచుకోవాలి

ఎల్లారెడ్డిపేట, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): గర్భిణులు ఆరోగ్య సమస్యలపై అవగాహన పెంచుకుని తల్లిబిడ్డలు సురక్షితంగా ఉండేందుకు వైద్య సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రోగ్రాం అధికారి అనిత అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లబొప్పాపూర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వైద్యురాలు సౌజన్యతో కలిసి బుధవారం ఆమె సందర్శించారు. గర్భిణీల కోసం తెలంగాణ ప్రభుత్వం 'అమ్మ కోసం' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. సిబ్బంది అవగాహన పెంచుకుని పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. వైద్యాధికారి సరియాఅంజుం, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## విద్యార్థుల సంఖ్య పెంపునకు కృషి..

చందుర్తి, మార్చి 19 (ఆంధ్రజ్యోతి) : పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాధికారి వినయ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థుల క్యాలెండర్‌ను మండల విద్యాధికారి వినయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ చందుర్తి పాఠశాలలో వినూత్న కార్యక్రమాలను చేపడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థుల వ్యక్తిగత ఫోటోలతో కూడిన క్యాలెండర్‌ను రూపొందించడం అభినందనీయమన్నారు. పాఠశాలలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించి వచ్చే విద్యా సంవత్సరం విద్యార్థుల సంఖ్యను పెంపొందించడానికి ఉపాధ్యాయ బృందం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వేముల సుజాత, గుర్రం బాలకిషన్, ప్రసాద్, శ్రీధర్, రవి, నరేష్, అనిత, మమత, స్వప్న, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తుల వద్దకే భద్రాది కల్యాణ తలంబ్రాలు

సిరిసిల్ల టౌన్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి) : భద్రాచలంలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించే శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవంలోని తలంబ్రాలను ఆర్టీసీ కార్గో ద్వారా భక్తుల వద్దకు అందేజేస్తామని సిరిసిల్ల ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రకాష్‌రావు అన్నారు. బుధవారం సిరిసిల్లపట్టణం పాతబస్టాండ్ ప్రయాణ ప్రాంగణంలో తలంబ్రాల రశీదు, పుస్తకాలను డీఎం ప్రకాష్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిరిసిల్ల పాత బస్టాండ్‌లోని కార్గో కార్యాలయంలో డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, ఏజెంట్ల వద్ద రూ. 151 చెల్లించి తలంబ్రాల రసీదు తీసుకోవాలన్నారు. కల్యాణం అనంతరం తలంబ్రాలను డబ్బులు చెల్లించిన భక్తుల గృహాలకే పంపిస్తామన్నారు. శ్రీసీతారాముల కల్యాణానికి వెళ్లలేని భక్తులు ఆర్టీసీ అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్గో, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## సాగునీరు అందించే వరకు పోరాటం..



వినతిపత్రాన్ని అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వీర్నపల్లి, మార్చి 19 (ఆంధ్రజ్యోతి) : ఎండిపోతున్న పంట పొలాలకు సాగునీటిని అందించే వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం ఆగదని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు. వీర్నపల్లి మండలం మద్దిమల్ల రాయిని చెరువు 9వ ప్యాకేజీ పెండింగ్ పనులను ప్రభుత్వం పూర్తిచేసి మండలంలోని చెరువులను నింపాలని నాఫ్స్ కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, రైతులతో కలిసి రాయిని చెరువు నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు బుధవారం పాదయాత్ర చేపట్టారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, మహిళా మండల అధ్యక్షురాలు గుగులోతు కళ, సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, బంజారా సంఘం జిల్లా అధ్యక్షులు సురేష్ నాయక్, మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు చాంద్ పాషా, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీటి సరఫరాలో ఆటంకాలు ఉండొద్దు..

### - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



మిషన్ భగీరథ నీటి శుద్ధి ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్

వేములవాడ టౌన్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు సరఫరాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చూసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత ఉద్యోగులను ఆదేశించారు. వేములవాడ మండలం అగ్రహారం సమీపంలోని మిషన్ భగీరథ ఫిల్టర్‌బెడ్, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్, నీటి శుద్ధా, సరఫరా, ల్యాబ్‌లను బుధవారం పరిశీలించారు. నీటిని శుద్ధి చేసే ప్రక్రియను క్షుణ్ణంగా కలెక్టర్‌కు మిషన్ భగీరథ ఇంజనీర్లు వివరించారు. పంపింగ్ సామర్థ్యం, స్టోరేజి వంటి వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి కాలం కావడంతో ప్రతి ఇంటికి నల్లనీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోజూ రెండు సార్లు జిల్లాలోని ఓహెచ్ఎస్ఆర్‌లను మిషన్ భగీరథ గ్రిడ్ ఇంజనీర్ నింపాలని అన్నారు. నీటి నాణ్యతను ప్రతి రోజు నాలుగు సార్లు పరిశీలించాలని సూచించారు. జిల్లాలో ఏఏ గ్రామాలకు త్రాగునీరు వెళ్లడం లేదు పూర్తిగా తెలుసుకోవాలని సూచించారు. త్రాగు నీరు వెళ్లని గ్రామాలకు మిషన్ భగీరథ నీరు వెళ్లేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.

ఆయన వెంట మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ కార్యనిర్వహక ఇంజనీరులు జానకి, శేఖర్‌రెడ్డి, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తదితరులు ఉన్నారు.

## సీఎంఆర్ లక్ష్యం పూర్తి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్

సిరిసిల్ల కలెక్టరేట్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి) : సీఎంఆర్ లక్ష్యం ప్రభుత్వం నిర్ణయించిన గడువులోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ ఆదేశించారు. ఖరీఫ్, రబీ సీజన్ రైస్ అప్పగింత, బ్యాంక్ గ్యారంటీ అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లాలోని రా, బాయిల్డ్ రైస్ మిల్లర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో అదనపు కలెక్టర్ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లు రబీ సీజన్ 2023 - 24 లో దిగుమతి చేసుకున్న ధాన్యం 256343 టన్నులు , మొత్తం బియ్యం 174313 ఇవ్వాల్సి ఉండగా, 143656 టన్నులు ఇచ్చారు. అలాగే ఖరీఫ్ 2024 - 25 దిగుమతి చేసుకున్న ధాన్యం 211572 మొత్తం బియ్యం 142150 ఇవ్వాల్సి ఉండగా ఇప్పటిదాకా 21103 ప్రభుత్వానికి అందజేశారు. ఆయా రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీలు త్వరితగతిన అందజేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. రైస్ మిల్లులకు రోజు వారీ లక్ష్యాలు నిర్ణయించి, వాటిపై సమీక్షించాలని పేర్కొన్నారు. పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏ రైస్‌మిల్లు లక్ష్య సాధనలో వెనుకబడి ఉన్నాయో గుర్తించాలని, నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. వారు సీఎంఆర్ ఎందుకు ఇవ్వడం లేదో తెలుసుకోవాలని, సరైన ప్రణాళిక రూపొందించి లక్ష్యం చేరుకునేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. లక్ష్యం పూర్తి చేయడంలో రైస్ మిల్లర్లకు ఉన్న ఇబ్బందులను పరిష్కరించాలని సూచించారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వసంతలక్ష్మీ, జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ రజిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు మానుకోవాలి



వినతిపత్రాన్ని అందిస్తున్న నాయకులు

సిరిసిల్ల కలెక్టరేట్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధివిధానాలను మానుకోవాలని భారతీయ మజ్దూర్ సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు కలాల్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బీఎంఎస్ కేంద్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం రాష్ట్ర బడ్జెట్‌లో సవరణలు చేయాలని కలెక్టరేట్ ఎదుట ధర్నా చేసి ఏవో రాంరెడ్డికి వినతిపత్రాన్ని అందించారు. ఈసందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీడి కార్మికులకు ఇస్తామన్న రూ.4వేల జీవనభృతి అమలు చేయాలన్నారు. బీడి కార్మికుల ఈపీఎఫ్ పెన్షన్‌ను ఐదువేలకు పెంచి 50 శాతం రిలీఫ్‌పెన్షన్‌పెంచాలన్నారు. ఈనెల 29న సిరిసిల్లలె రాష్ట్ర బీడికార్మిక సంఘం అధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర మహాసభలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బీఎంఎస్ జాతీయ కార్యవర్గ సభ్యులు సుధీర్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేష్, బీడికార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిలివేరి కృష్ణయ్య, మహిళా కార్యకర్తలు మంజుల, కీర్తి పాల్గొన్నారు.

## మల్కపేట రిజర్వాయర్ కాలువల పనులు చేపట్టాలి

కోనరావుపేట, మార్చి 19 (ఆంధ్రజ్యోతి) : మల్కపేట రిజర్వాయర్‌లో నీరు నింపి రిజర్వాయర్ సంబంధించిన కాల్వపనులు చేపట్టారని బీజేపీ మండల అధ్యక్షుడు మిర్యాల్‌కార్ బాలాజీ అన్నారు. మల్కపేట రిజర్వాయర్‌లో నీరు నింపి కాల్వ పనులు చేపట్టాలని కోరుతూ కోనరావుపేట డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మల్కపేట రిజర్వాయర్ 3 టీఎంసీల నీరును నింపి సాగుకు నిరందించాలన్నారు. మల్కపేట రిజర్వాయర్ కాలువ పనులు ఏది కూడా పూర్తి కాలేదన్నారు. కాలువ పనులు వెంటనే చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సురేష్ గౌడ్, జింక వెంకటి, రామచంద్రం, పరుశురాం, వెంకటేశం, తిరుపతి, జితేందర్‌రెడ్డి, నాగరాజు, మహేష్, వేణు, సాగర్, రాములు తదితరులు ఉన్నారు.

## గంజాయి కేసుల్లో పట్టుబడిన వారికి కౌన్సెలింగ్

చందుర్తి, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): గంజాయి సేవించినా, విక్రయించినా, రవాణా చేయించినా కఠిన చర్యలు తప్పవని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. చందుర్తి సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో గతంలో గంజాయితో పట్టుబడిన నిందితులకు బుధవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ తమ తమ నేరప్రవృతిని మార్చుకొని సత్ప్రవర్తనతో మెదలాలని లేకుంటే హిస్టరీ షీట్స్, పిడియాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. సర్కిల్ పరిధిలో గంజాయి కేసులలో ఉన్న పాత నెరస్తులపై పోలీస్ నిఘా ఎప్పుడు ఉంటుందని, జిల్లాలో ఎస్పీ నేతృత్వంలో గంజాయి నియంత్రణకు చర్యలు చేపట్టామన్నారు. గంజాయి అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. గంజాయి పరీక్షలు నిర్వహించేందుకు కిట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. చందుర్తి, రుద్రంగి ఎస్సైలు అంజయ్య,అశోక్ పాల్గొన్నారు.

## ప్రేమ పేరుతో బాలికకు వేధింపులు

● పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి
● ఇద్దరిపై కేసు నమోదు

పెగడపల్లి, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం రామభద్రునిపల్లి గ్రామానికి చెందిన ఓ బాలికను ప్రేమ పేరుతో ఒక యువకుడు, బాలుడు వేధించగా ఆమె పురుగుల మందుతాగి చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందింది. పెగడపల్లి ఎస్‌ఐ రవికిరణ్ తెలిపిన వివరాల ప్రకారం బాలిక పెగడపల్లి మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్‌లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. రామభద్రునిపల్లి గ్రామానికి చెందిన బాస రాము అనే యువకుడు, గొల్లపల్లిమండలం రంగదామునిపల్లి గ్రామానికి చెందిన మరొక బాలుడు బాధిత బాలికను ప్రేమ పేరుతో వేధించసాగారు. బాలిక ఒప్పుకోకపోతే పరువు తీస్తామని భయభ్రాంతులకు గురిచేశారు. దీంతోబాలిక ఈనెల 15న పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. తల్లిదండ్రులు చికిత్స నిమిత్తం కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించగా పరిస్థితి విషమించి బుధవారం మృతిచెందింది. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు నిందితులిద్దరిపై బీఎన్‌ఎస్ మరియు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రవికిరణ్ తెలిపారు.

## ప్రాణం తీసిన చేపల వేట

ఎల్లారెడ్డిపేట, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): చేపల వేట ఓ నిండు ప్రాణాన్ని బలి తీసుకుంది. రెండురోజుల కిందట అదృశ్యమైన భవన నిర్మాణ కార్మికుడు కమటం ఉదయ్‌కిరణ్(35) అదృశ్యమై ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామశివారులోని మానేరు వాగులో బుధవారం శవమై తేలాడు. ఈ సంఘటన స్థానికంగా విషాదం నింపింది. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం మేరకు.. గ్రామంలోని ఉదయ్‌కిరణ్ స్థానికంగా భవన నిర్మాణ కార్మికుడిగా పనులు చేస్తుండేవాడు. ఈనెల 17న ఇంటి నుంచి బయటకు వెళ్లిన అతడు తిరిగి ఇంటికి చేరుకోలేదు. ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు చుట్టుపక్కల గాలించిన ఆచూకీ లభించలేదు. బుధవారం మానేరు వాగు వైపుకు వెళ్లిన రైతులకు గట్టుపై దుస్తులు కనిపించాయి. దాంతో పోలీసులకు సమాచారం అందించారు. ఘటనస్థలానికి చేరుకున్న పోలీసులు స్థానికుల సహాయంతో మృతదేహాన్ని బయటకు వెలికితీయించారు. చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు ఈత రాకపోవడంతో నీట మునిగి మృతిచెందాడని భావిస్తున్నారు. మృతదేహం కుళ్లిపోవడంతో పోలీసులు సిరిసిల్ల నుంచి వైద్యులను ఘటన స్థలానికి తీసుకు వచ్చి అక్కడే పోస్టుమార్టం నిర్వహించారు. మృతుడికి భార్య సరళ, ఇద్దరు కూతుళ్లు అవంతిక, అశ్వితలు ఉన్నారు. మృతుడి భార్య సరళ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నామని ఎస్‌ఐ రమాకాంత్ వివరించారు.

## విద్యుదాఘాతంతో ఒకరి మృతి

మానకొండూర్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో బుధవారం విద్యుదాఘాతంతో ఓ వ్యక్తి మృతిచెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి.. గ్రామానికి చెందిన తాండ్ర దేవయ్య(55) తన ఇంటి బంగ్లాపై ఉన్న కవరును తీసుకవచ్చేందుకు వెళ్లాడు. బంగ్లాపై ఉన్న ఇనుపరాడ్డును ముట్టుకోవడంతో విద్యుదాఘాతానికి గురిఅయి అక్కడిక్కడే మృతిచెందాడు. మృతుడి కుమారుడు రాకేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ లక్ష్మీనారాయణ తెలిపారు.

## కారు బోల్తా.. పలువురికి గాయాలు

ముస్తాబాద్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంకట్రావుపల్లె గ్రామ శివారులో కారు బోల్తా పడి పలువురికి గాయాలైన సంఘటన బుధవారం జరిగింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎలాల్లారెడ్డిపేట మండలానికి చెందిన నవీన్, చరణ్, మనోజ్, అజ్జూలు మంగళవారం పనిమీద హైదరాబాద్‌కు వెళ్లారు. ఉదయం తిరిగి వస్తుండగా కార్ టైర్ పగిలిపోవడంతో పక్కనే ఉన్న కల్వర్టు వైపు దూసుకెళ్లి బోల్తాపడింది. సమీపంలో ఉన్న గ్రామస్థులు కారులో ఉన్న వారిని బయటకు తీసి మండల కేంద్రంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్నారు. పెను ప్రమాదం నుండి బయట పడటంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు.

## రిటైర్డ్ తహసీల్దార్, మరో ఇద్దరిపై కేసు నమోదు

చందుర్తి, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా భూమి పట్టా చేసిన సంఘటనలో రిటైర్డ్ తహసీల్దార్‌తో పాటు మరో ఇద్దరిపై కేసు నమోదు నమోదు చేసినట్లు ఎస్సై అంజయ్య బుధవారం తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన దొంగరి వెంకట రాములు చెందిన 73 సర్వే నంబరుగల రెండు ఎకరాల ఎనిమిది గుంటల భూమితో పాటు, దొంగరి శంకర్ చెందిన 73సర్వేనంబరు గల రెండుఎకరాల ఏడుగుంటల భూమిని కలుపుకొని మొత్తం 4ఎకరాల 15గుంటలను ఇదే గ్రామానికి చెందిన ఈర్లపల్లి రాములు అలియాస్, చిన్న రాములు అక్రమంగా పట్టా చేసుకున్నాడు. అక్రమ పట్టాచేసుకున్న రాములతోపాటు అప్పటి తహసీల్దార్ రాజగోపాలరావు, వీఆర్వో రాజేష్‌లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అక్రమ పట్టాచేసుకున్న ఈర్లపల్లి రాములును అదుపులోకి తీసుకోగా, రిటైర్డ్ తహసీల్దార్ రాజగోపాల్ రావును, వీఆర్వో రాజేష్‌ను త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని తెలిపారు.

## తప్పుడు పోస్టులు పెట్టిన ఇద్దరిపై కేసు నమోదు

ఇల్లంతకుంట, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణపై సోషల్‌మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టిన ఇద్దరిపై కేసునమోదు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన కముటం శ్రీధర్ వాట్సాప్‌లో, ఇదే గ్రామానికి చెందిన పసుల బాబు ఫేస్‌బుక్‌లో ఎమ్మెల్యే పాతవీడియోలను ఎడిట్‌చేసి పెట్టారు. ఇతరుల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించిన వీరిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూంపెల్లి రాఘవరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## అభ్యంతరకరంగా పోస్ట్ పెట్టిన వ్యక్తిపై కేసు

తంగళ్లపల్లి, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): తంగళ్ళపల్లి మండల తహసీల్దార్‌పై అసభ్యకరంగా వాట్సాప్‌లో పోస్టుపెట్టిన నక్క నరేష్‌పై కేసు నమోదుచేసినట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు. అసభ్యకరమైన పోస్టులుపెడుతూ విధులకు ఆటంకపరిచేవిధంగా, ప్రజలలో ఉద్యోగులపై చులకన భావం ఏర్పడేవిధంగా చేశాడని తహసీల్దార్ జయంత్ కుమార్ ఫిర్యాదుచేశారు. కేసునమోదు చేసుకొని పోస్టుచేసిన మండెపల్లి గ్రామానికిచెందిన నక్కనరేష్ మొబైల్‌ఫోన్ సీజ్ చేసినట్లు తెలిపారు. ఎవరైనా ఇతరుల మనోభావాలు దెబ్బతినే విధంగా, వర్గాల మధ్య రెచ్చగొట్టే విధంగా సోషల్ మీడియాలో వీడియోస్ గాని, అసభ్యకరమైన, రెచ్చగొట్టేరాతలు రాసి పోస్టులు పెడితే వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు తసుకుంటామని ఎస్‌ఐ హెచ్చరించారు.

## విద్యుదాఘాతంతో నెమలి మృతి

తిమ్మాపూర్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎల్ఎండీ రిజర్వాయర్ సమీపంలోగల పంటపొలాలవద్ద నెమలి విద్యుత్‌దాఘాతంతో మృతిచెందింది. గమనించిన స్థానికులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఫారెస్ట్ అధికారులు మాట్లాడుతూ నెమిలి ఎగిరేక్రమంలో పక్కనే ఉన్న విద్యుత్‌ట్రాన్స్‌ఫార్మర్‌వైర్లకు తాకి షాక్‌తో మృతిచెందినట్లు తెలిపారు.

## చికెన్ సెంటర్‌లో కోళ్లు చోరీ

శంకరపట్నం, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామంలోని ఓ చికెన్‌సెంటర్‌లో కోళ్లు చోరీకి గురయ్యాయి. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. కన్నాపూర్ గ్రామానికి చెందిన మహ్మద్‌రజాక్ చికెన్‌సెంటర్ నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఇంటిముందు ఇనుపజాలి బాక్స్‌లో 20కోళ్లు ఉంచాడు. మంగళవారం అర్థరాత్రి దాటాక గుర్తు తెలియని వ్యక్తులు జాలితాళాలు పగలగొట్టి కోళ్లు ఎత్తుకెళ్లారని బాధితుడు వాపోయాడు. వీటి విలువ రూ.8వేల వరకు ఉంటుందని తెలిపారు. చోరీపై కేశవపట్నం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

# అందమైన చేతి రాత బంగారు భవితకు బాట



● విద్యార్థులు దృష్టి సారిస్తే అధిక మార్కులు ● రేపటి నుంచి పదో తరగతి పరీక్షలు

వెల్గటూర్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): అక్షరం విలువ తెలపడానికి మన భావాన్ని స్పష్టంగా వ్యక్తం చేయడానికి అందమైన చేతి రాత అవసరం. పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు విద్యార్థులు రేయింబవళ్లు పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. చదవడం ఎంత ముఖ్యమో ఎలా రాశామనేది కూడా అంతే ముఖ్యం. అందుకే విద్యార్థులు చేతి రాతపై అవగాహన పెంచుకుంటే మంచి మార్కులు సాధించవచ్చు. శుక్రవారం నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో విద్యార్థులు అధిక మార్కులు సాధించడానికి ఆంధ్రజ్యోతి అందిస్తున్న ప్రత్యేక కథనం..

### అందమైన చేతి రాతతో ఉత్తమ ఫలితాలు

అందమైన చేతి రాత ఉంటే పరీక్షల్లో అధిక మార్కులు సాధించవచ్చు. కానీ సాంకేతికత పుణ్యమా అని.. ఆయుధం లాంటి అక్షరం అష్టవంకర్లు పోతోంది. కంప్యూటర్లు, ట్యాబ్‌లు, సెల్‌ఫోన్‌ల కారణంగా చేతి రాతపై అంతగా దృష్టి సారించడం లేదు. చాలా మంది విద్యార్థులు గుండ్రంగా రాయలేక పోవడం ఆందోళన కలిగించే అంశం. అక్షరాలు అందంగా, స్పష్టంగా రాస్తే పరీక్ష పేపర్లు దిద్దే వారిలో రాసే అంశంపై పాజిటివ్ దృక్పథం కలిగి మంచి మార్కులు వేసే అవకాశం ఉంటుంది.

### మారిన పరీక్ష విధానం

పదో తరగతిలో ఈ ఏడాది పరీక్ష విధానం మారింది. గతంలో ఆరు సబ్జెక్టులకు పదకొండు పేపర్లు ఉండేవి. కానీ ఈ ఏడాది దానిని ఏడు పేపర్లకు కుదించారు. గతంలో సమా ధాన పత్రాలు విడిగా ఇచ్చేవారు. కానీ ఇప్పుడు ఒకేసారి 24 పేజీల సమాధాన పత్రం ఒకేసారి ఇస్తారు. దీనితో విద్యార్థులు ఆందోళనకు గురి కాకుండా మొత్తం పేజీలు ఒకే విధంగా చేతి రాత ఉండేలా చూసుకోవాలి. విద్యార్థులు చేతి రాత మీద ప్రత్యేక దృష్టి పెట్టి పరీక్షలు రాస్తే మంచి మార్కులు సాధిస్తారనడంలో ఎలాంటి సందదేహం లేదు. విద్యార్థులు చేసే చిన్న చిన్న తప్పులకు మార్కుల్లో కోత పడే అవకాశం ఉంది. అక్షర దోషాలు, వ్యాకరణ దోషాలు, చేతి రాత స్పష్టంగా లేక పోవడంతో మార్కులకు కోత పడే ప్రమాదం ఉంది. ముఖ్యంగా చేతి రాత బాగా లేని కారణంగా చాలా మంది విద్యార్థులు మంచి మార్కులు సాధించలేక పోతున్నారు.



చేతి రాత సాధన చేస్తున్న కుమ్మరిపల్లి కేజీబీవీ పదో తరగతి బాలికలు

### చేతి రాతపై దృష్టి సారించాలి

రంగ శ్రీనివాస్, తెలుగు ఉపాధ్యాయుడు



పదో తరగతి విద్యార్థులు చేతి రాతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. రాసేటప్పుడు కూర్చునే భంగిమ, పెన్ను పట్టుకునే విధానం చేతిరాతపై ప్రభావం చూపుతుంది. తెలుగులో అక్షరాలు గుండ్రంగా ముత్యాలను తలపించేలా ఉండాలి. చేతి రాతను బట్టి మార్కుల సాధన ఉంటుందనే విషయాన్ని విద్యార్థులు గుర్తుంచుకోవాలి. చేతిరాతపై పిల్లలతో పాటు తల్లిదండ్రులు దృష్టి సాధించాలి.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

ఎల్లారెడ్డిపేట, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న వాహనాన్ని ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి శివారులోని పట్టుకున్నామని ఎస్‌ఐ రమాకాంత్ బుధవారం తెలిపారు. ఏఎస్‌ఐ నారాయణ ఆధ్వర్యంలోని పోలీసులు సింగారం గ్రామ శివారులోని వాహన తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో ఇసుకతో ట్రాలీ ఆటో వెళుతోందన్నారు. వాహనాన్ని ఆపి రవాణాకు సంబంధించిన పత్రాలను చూపాలని కోరడంతో అనుమతి పత్రాలు లేవన్నాడు. దాంతో ట్రాలీ ఆటోను పోలీస్ స్టేషన్‌కు తరలించి డ్రైవర్ గండికోట వెంకటేశ్‌పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేశామని వెల్లడించారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించామన్నారు. అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్‌ఐ రమాకాంత్ హెచ్చరించారు.

## రేషన్ బియ్యం పట్టివేత

ఎల్లారెడ్డిపేట, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలం సింగారం గ్రామ శివారులోని ఆటోలో తరలిస్తున్న 10క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నామని ఎస్‌ఐ రమాకాంత్ బుధవారం తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణకు సమాచారం రావడంతో కాపు కాచి బియ్యం పట్టుకున్నామని పేర్కొన్నారు. ఆటోతో పాటు బియ్యం స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించామని చెప్పారు. నారాయణపూర్‌లోని అనరాసి దేవరాజు తన ఆటోలో బియ్యంను తరలిస్తున్న పట్టుబడ్డాడని పేర్కొన్నారు. గ్రామాల్లోని లబ్ధిదారులవద్ద నుంచి తక్కువ ధరకు బియ్యం కొనుగోలు చేసి గంభీరావుపేట మండలం లింగన్నపేటలోని రైస్‌మిల్లు యజమాని లింగారావుకు విక్రయిస్తున్నానని విచారణలో వెల్లడించాడని తెలి పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని ఎస్‌ఐ రమాకాంత్ వివరించారు.

## విద్యార్థి కిడ్నాప్ కలకలం

● గంటలో ఛేదించిన పోలీసులు

పెగడపల్లి, మార్చి 19 (ఆంధజ్యోతి): పెగడపల్లిలో బుధవారం మధ్యాహ్నం విద్యార్థి కిడ్నాప్ కలకలం సృష్టించింది. వెంటనే పోలీసులకు సమాచారం అందడంతో బాలుడిని తీసుకెళ్తున్న కారును వెంబడించి విద్యార్థిని కాపాడి, నలుగురు కిడ్నాపర్లను అదుపులోకి తీసుకున్నారు. ఎస్‌ఐ సీహెచ్ రవి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. పెగడపల్లి మండలం నందగిరి గ్రామానికి చెందిన అయిలవేని రంజిత్‌కుమార్ (16) మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో పదో తరగతి చదువుతున్నాడు. పాఠశాల ముగించుకొని మధ్యాహ్నం స్నేహితుడైన శివరాత్రిశివకు చెందినబైక్‌పై ఇంటికి వెళ్తున్నాడు. విద్యుత్ ఉపకేంద్రం సమీపంలోని ప్రధానరహదారిపై కారులో వచ్చిన గుర్తుతెలియని వ్యక్తులు ద్విచక్ర వాహనాన్ని అడ్డగించారు. అనంతరం రంజిత్‌కుమార్‌ను బలవంతంగా కారులో ఎక్కించుకుని తీసుకెళ్లారు. ఈవిషయాన్ని రంజిత్‌కుమార్ స్నేహితుడైన శివ పాఠశాల ఉపాధ్యాయులతోపాటు అతడి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. దీంతో అప్రమత్తమైన ఎస్‌ఐ రవికిరణ్ కారును వెంబడించి నలుగురు కిడ్నాపర్లను పట్టుకున్నారు. నిందితులైన కరీంనగర్ సమీపంలోని తీగలగుట్టపల్లికి చెందిన నవీన్ కుమార్, ఆరెపల్లి అనీల్, గసిగంటి వర్దన్, మైస అజయ్‌ను అదుపులోకి తీసుకొని విచారించారు. కిడ్నాపర్లలో ఒకరైన నవీన్‌కుమార్‌కు చెందిన పెంపుడు కుక్కను దొంగలించాడనే అనుమానంతో రంజిత్‌కుమార్‌ను కిడ్నాప్ చేసినట్లు నిందితులు ఒప్పుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. విద్యార్థి తండ్రి కోటయ్య ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రవికిరణ్ వివరించారు. కాగా కిడ్నాప్ కేసును గంటలోపే ఛేదించిన ఎస్‌ఐ రవికిరణ్, పోలీస్ సిబ్బంది వెంకట్‌రెడ్డి, రవీందర్, శ్రీనివాస్‌ను ఎస్పీ అశోక్‌కుమార్, డీఎస్పీ రఘుచందర్ అభినందించారు.

## కూతురుతో చనువుగా ఉంటున్నాడని యువకుడిపై దాడి

● యువతి తండ్రితో పాటు పలువురిపై అట్రాసిటీ కేసు

మల్యాల, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): తన కూతురుతో చనువుగా ఉంటున్నాడని ఓ యువకుడిని కారులో తీసుకెళ్లి కులం పేరుతో దూషించడమే కాకుండా దాడికి పాల్పడిన తండ్రితో పాటు పలువురు వ్యక్తులపై బుధవారం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేశ్‌కుమార్ తెలిపారు. మల్యాల మండలం బల్వంతాపూర్‌కు చెందిన జోగు పవన్ అనే యువకుడు పెగడపల్లి మండలం బతికెపల్లికి చెందిన యువతితో కొన్నాళ్లుగా చనువుగా ఉంటున్నాడని యువతి తండ్రి కొందరి సహాయంతో పవన్‌ను ఆదివారం మల్యాల నుంచి కారులో బతికెపల్లి శివారుకు తీసుకెళ్లారు. అక్కడ కులం పేరుతో దూషిస్తూ దాడికి పాల్పడుతూ చంపుతామని బెదిరించినట్లు పవన్ తల్లి పద్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో యువతి తండ్రితో పాటు దాడికి పాల్పడిన వారిపై కేసునమోదు చేయగా డీఎస్పీ రఘుచందర్, సీఐ నీలంరవి మల్యాల, బతికెపల్లిలో బుధవారం విచారణ జరిపారు.

## విద్యుదాఘాతంతో గుడిసె దగ్ధం

ఎల్లారెడ్డిపేట, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలం దేవుని గుట్టతండాలోని అంగోతు కైక గుడిసె ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో బుధవారం దగ్ధమైంది. ఇంటిలోని వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. ఆమె కొడుకు గణేశ్‌కు సంబంధించిన విద్యా ధ్రువీకరణ పత్రాలను కాలిపోయాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనస్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకు వచ్చారు. అప్పటికే గుడిసెతో పాటు బియ్యం, దుస్తులు, సామగ్రికాలిపోయింది. సుమారు రూ.2లక్షలనష్టం వాటిల్లింది. విద్యుతు స్తంభం నుంచి వచ్చే కరెంటుతీగ రాపిడిజరిగి ప్రమాదం చోటు చేసుకుందని అనుమానిస్తున్నారు. విషయం తెలుసుకున్న ఏఎంసీ చైర్‌పర్సన్ సబేరాబేగం, నాయకులు నర్సయ్య, లక్ష్మారెడ్డి, గౌస్‌లు, బుచ్చాగౌడ్, శ్రీనివాస్‌లు చేరుకుని ప్రమాద తీరును అడిగి తెలుసుకున్నారు.

## వృద్ధురాలి మృతదేహం లభ్యం

తిమ్మాపూర్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని దిగువమానేరు జలాశయంలో బుధవారం సాయంత్రం ఓవృద్ధురాలి మృతదేహం లభ్యమైంది. డ్యాంలో ఓవృద్ధురాలి మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు ఎల్ఎండీ పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు డ్యాంలో మృతదేహం, సమీపంలో బ్యాగును గుర్తించారు. అందులోని ఆధార్‌కార్డు దాని ఆధారంగా మృతురాలు చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామానికిచెందిన అందే మల్లవ్వ (77)గా గుర్తించారు. దీంతో వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి, మృతదేహాన్ని కరీంనగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

## ఎన్టీపీసీలో 12 కిలోల గంజాయి పట్టివేత

జ్యోతినగర్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీ ప్రాజెక్టు మెటీరియల్ గేటు సమీపంలో రాజీవ్ రహదారిపై బుధవారం కారులో తరలిస్తున్న 12 కిలోల గంజాయిని స్థానిక పోలీసులు పట్టుకున్నారు. రాజీవ్ రహదారిపై ఎన్టీపీసీ ఎస్‌ఐ ఉదయ్‌కిరణ్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీలు చేస్తున్న సమయంలో కారులో రవాణాచేస్తున్న గంజాయిని పట్టుకొని నిందితుడు మాలమల్లేశం(33)ను అదుపులోకితీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని సీలేరు అటవీప్రాంతంలో మల్లేశం గంజాయిని కొనుగోలు చేసి కొత్తగూడెం, ములుగు జిల్లా మీదుగా ఎన్టీపీసీకి కారులో వచ్చాడని ఎస్‌ఐ ఉదయ్ తెలిపారు. ఎన్టీపీసీ ప్రాంతంలోని లేబర్ కాలనీలో కొంతగంజాయి విక్రయించి తిరిగి కరీంనగర్‌కు చెల్లాలని మల్లేశం భావించాడని, వాహనాల తనిఖీలోపట్టుబడ్డాడని ఎస్‌ఐచెప్పారు. నిందితుడినుంచి12కిలోల గంజాయిని, కారును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



గంజాయిని సీజ్ చేస్తున్న ఎన్టీపీసీ ఎస్‌ఐ ఉదయ్ కిరణ్

## పన్నుల వసూళ్లలో హుజూరాబాద్, జమ్మికుంట మొదటి స్థానం



హుజూరాబాద్‌లో విజయకేతనం చూపిస్తున్న మున్సిపల్ సిబ్బంది


హుజూరాబాద్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): హుజూరాబాద్ మున్సిపాలిటీ ఇంటిపన్నుల వసూళ్లలో మొదటిస్థానంలో నిలిచిందని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య అన్నారు. బుధవారం హుజూరాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం వంద శాతం ఇంటిపన్నుల వసూళ్లు చేసి రాష్ట్రంలో మొదటిస్థానంలో నిలిచామన్నారు. రాష్ట్రంలో 143 మున్సిపాలిటీలు ఉండగా హుజూరాబాద్ మొదటి స్థానంలో ఉండడం అభినందనీయమన్నారు. మున్సిపాలిటీలోని 30వార్డుల్లో 8917నివాసాలు ఉండగా, రూ.2.64కోట్లబకాయిలు ఉన్నాయన్నారు. రెండు నెలలలుగా సిబ్బందితో స్పెషల్‌డ్రైవ్ చేపట్టి వంద శాతం ఇంటిపన్నులు వసూళ్లు చేశామన్నారు. ప్రభుత్వ కార్యాలయాల ద్వారా, పోలీస్‌శాఖ నుంచి రూ.5.41లక్షలు, కోర్టు బిల్డింగ్‌ల ద్వారా రూ. 3.80లక్షలు, ఎంపీడీవో కార్యాలయం ద్వారా రూ.1.18లక్షలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా రూ.1.18లక్షల చెల్లింపు జరిగాయన్నారు. వంద శాతం పన్నులు వసూళ్లు జరిగినందున 15వ ఆర్థిక సంఘం నుంచి కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు సత్వరమే వచ్చే అవకాశాలున్నాయన్నారు. పట్టణ ప్రజలు వందశాతం పన్నులు చెల్లించి మున్సిపాలిటీ సిబ్బందికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

● తైబజార్‌కు రూ. 16.40లక్షలు

హుజూరాబాద్ మున్సిపాలిటీలోని తైబజార్ బహిరంగ వేలం ద్వారా రూ.16.40లక్షలకు వేలంపాట ద్వారా నిధులు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య తెలిపారు. బహిరంగ వేలంలో ఐదుగురు వ్యక్తులు పాల్గొనగా, రామకృష్ణ అనే అతడు వేలం ద్వారా పాటలో చేజిక్కించుకొ న్నాడు. గత సంవత్సరం రూ.15.55లక్షలు రాగా, ఈఏడాది రూ. 16.40 లక్షలు వచ్చాయి.

### జమ్మికుంట మున్సిపాలిటీ..

**జమ్మికుంట:** జమ్మికుంట మున్సిపాల్టీ ఆస్తిపన్నులు వందశాతం వసూళ్లు చేసి రాష్ట్రంలో మొదటిస్థానంలో నిలిచిందని కమిషనర్ ఎండీ ఆయాజ్ తెలిపారు. బుధవారం జమ్మికుంట మున్సిపల్‌పరిధిలో చేపట్టిన ఆస్తిపన్నుల బకాయిల వసూళ్లలో కమిషనర్ స్వయంగా పాల్గొన్నారు. వందశాతం పూర్తిఅయిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ పన్నుల వసూళ్లకు ప్రతి ఒక్కరు సహకరించడం సంతోషంగా ఉందన్నారు. అంతకు ముందు కమిషనర్‌ను అధికారులు, సిబ్బంది కలిసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ నరేష్, టీపీవో శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



తిమ్మాపూర్‌లో దీక్షకు సంఘీభావం తెలిపి మాట్లాడుతున్న మాజీఎమ్మెల్యే కోరుకంటి చందర్

## నీళ్ల కోసం ఉద్యమించాల్సి వస్తుందనుకోలేదు

● రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

సుభాష్‌నగర్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో మళ్లీ నీళ్లకోసం ఉద్యమించాల్సిన పరిస్థితి వస్తుందనుకలేదని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం కాళేశ్వరం ప్రాజెక్టు విశిష్టతను వివరిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని ఎండగడుతూ రామంగుండం నుంచి ఎర్రవెల్లిలోని కేసీఆర్‌ఫాంహౌజ్ వరకు చేపట్టిన పాదయాత్రలో భాగంగా కరీంనగర్‌లో ఆయన మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో గోదావరిని ఎండగొట్టారని అన్నారు. రైతుల పట్ల కక్ష్య సాధింపుధోరణి విడనాడాలని ఈ పాదయాత్ర చేపట్టానని అన్నారు. కేసీఆర్ హయాంలో గోదావరి ఎలా నిండుకుండలా ఉన్నదో అలాగే నింపాలని డిమాండ్ చేశారు. లేదంటే నిరవధిక నిరాహార దీక్ష చేపడతామన్నారు. సమావేశంలో మాజీఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, సుడా మాజీచైర్మెన్ జీవీ రామకృష్ణారావు, చల్ల హరిశంకర్, తదితరులు పాల్గొన్నారు.

### నిండుకుండలా ఉన్న గోదావరిని ఎండబెట్టారు

**తిమ్మాపూర్:** నిండుకుండాల ఉన్న గోదావరిని ఎండబెట్టారని, ఫలితంగా రైతుల పంటలు ఎండుతున్నాయని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆరోపించారు. 'గోదావరి కన్నీటి గోస' అనే నినాదంతో కోరుకంటి చందర్ చేపట్టిన మహాపాదయాత్ర బుధవారం తిమ్మాపూర్ మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆయనకు రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి ఎండిపోయి 15నెలలు అవుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి కూడా 15నెలలు అవుతుందని అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి ఉన్నప్పుడు 10 ఏండ్లు గోదావరి నిండుకుండాల ఉందన్నారు. ఇప్పుడు ఎడారిలా మారడంతో నీరులేక పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. దీంతో రైతుల కష్టాన్ని తెలియజేసేందుకు, ఎండిపోయిన గోదావరి నుంచి, కొండ పోచమ్మసాగర్ వరకు 180కిలోమీటర్ల వరకు రైతులతో కలసి మండు టెండలో పాదయాత్ర చేస్తున్నాం అని అన్నారు. ప్రజలు ప్రశ్నిస్తే తప్ప ప్రభుత్వం కదిలే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏవిధంగా పరిపాలన అందిస్తుందో ఇప్పుడు ప్రజలందరికీ అర్థమవుతోందన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించకపోతే ప్రభుత్వపతనం తప్పదని హెచ్చరించారు.

### ముసుగులు తొడిగి ఉంచడం సిగ్గుచేటు..

మహనీయులైన అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ లాంటి వారి ప్రతిమలు కనిపించకుండా ముసుగులలో ఉంచడం అనేది సిగ్గుచేటు అని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలో ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రాం విగ్రహాల ముసుగులు తొలంగించి వెంటనే ఆవిష్కరించాలని డిమాండ్ చేస్తూ 10 రోజులుగా తిమ్మాపూర్ మండల జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న రిలేనిరాహార దీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రావుల రమేష్, జేఏసీ నాయకులు దుండ్ర రాజయ్య, మాతంగి శంకర్, ప్రజలు పాల్గొన్నారు.

# పిచ్చుకా.. క్షేమమా..

- వినిపించని కిలకిలారావాలు
- ప్రశ్నార్థకంగా మనుగడ
- అంతరించిపోతున్న జాబితాలోకి బుజ్జిపిట్ట
- కాలుష్యం, రేడియేషన్, చెట్ల నరికివేతతో ముప్పు
- నేడు అంతర్జాతీయ పిచ్చుకల దినోత్సవం



కరీంనగర్ క్రైం, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): పిచ్చుకల కిలకిలరావాలు ఇష్టపడనివారు ఉండరు. తెల్లవారుతుండగానే కిచకిచమంటూ సంగీతాన్ని వినిపించేవి. పంట చేలల్లో, ఇళ్ల ముంగిట వేలాడ దీసిన వరి గొలుసులు తింటూ సందడి చేసేవి. ప్రస్తుతం మానతప్పిదాలు, వాతావరణ మార్పులతో వాటి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోంది. పెరుగుతున్న టెక్నాలజీ వాటికి శాపమవుతోంది. సెల్‌ఫోన్ టవర్ల రేడియేషన్, ఫ్యాక్టరీల కాలుష్యం కారణంగా పిచ్చుకలు, పొలాల్లో తిరిగే ఇతర పక్షులు కనిపించకుండా పోతుండడం ఆందోళనకు గురి చేస్తోంది. అంతరించే దశలో ఉన్న పిచ్చుకలతోపాటు ఇతర పక్షులను రక్షించుకోలేక పోతే భవిష్యత్ తరాలకు ఇలా ఉంటాయని బొమ్మల ద్వారా చూపించే పరిస్థితి నెలకొంటుంది. మనతో కలసి జీవిస్తూ, పర్యావరణ సమతుల్యాన్ని, జీవవైవిధ్యాన్ని, సమగ్రతను కాపాడే పిచ్చుకలను కాపాడుకోవడం అందరం కర్తవ్యంగా భావించాలి. పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడకపోతే భవిష్యత్ అంధకారమే. దీనిపై ప్రభుత్వాలు, పాలకులు స్వచ్ఛంద సంస్థలు పౌరులు స్పందించాలి. పిచ్చుకల సంరక్షణ కోసం నడుం బిగించాలి.

### పిచ్చుకలు పర్యావరణ హితాలు

పరిమాణంలో పిచ్చుక చిన్నదైనా ఆరోగ్యకరమైన పర్యావరణ వ్యవస్థకు ఎంతగానో సహకరిస్తాయి. పండ్లు, కాయల్లోని విత్తనాలు తిని వాటిని ఇతర ప్రాంతాల్లో విసర్జించడం ద్వారా ఆ ప్రాంతంలో కొత్త మొక్కలు వ్యాప్తి చెంది పర్యావరణంలో పచ్చదనం పెరిగి భూతాపాన్ని అదుపు చేయడానికి పరోక్షంగా సహకరిస్తాయి. పుష్పాల ఫలదీకరణ, పరాగసంపర్కం వంటి ప్రక్రియల ద్వారా కొత్త విత్తనాలు ఏర్పడడంలో పిచ్చుకల పాత్ర కీలకం. అదే సమయంలో పిచ్చుకల విసర్జకాలు భూమికి ఎరువుగా ఉపయోగపడి రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి రైతులకు సాగు వ్యయం భారం కాకుండా సహకరిస్తాయి. పంట చేలల్లో విత్తనాలు, ధాన్యంతోపాటు చిన్న చిన్న కీటకాలు, దోమల లార్వాను ఆహారంగా తీసుకుంటాయి. పిచ్చుకలు తగ్గడంతో లార్వా పెరిగి దోమలు వృద్ధి చెంది నేడు వైరల్, డెంగ్యూ, మలేరియా జ్వరాలూ విజృంభిస్తున్నాయి. ప్రస్తుతం కొందరు పాత సంప్రదాయాలను గౌరవిస్తూ ఇళ్ల ముంగిట వరి కంకులు కడుతున్నా వాటిని తినడానికి పిచ్చుకలు కనిపించక పోవడం బాధాకరం.

#### ● తగ్గడానికి కారణాలు

సెల్‌ఫోన్ సిగ్నల్స్ తీవ్రత(రేడియేషన్) అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఊరపిచ్చుకలు మనుగడ సాగించ లేవని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. ఆ టవర్ల నుంచి వెలువడే విద్యుదయస్కాంత తరంగాలు పిచ్చుకలను తరిమేస్తున్నాయని తాజాగా చేపట్టిన పరి శోధనల్లోనూ తేలింది. గాలి కాలుష్యం పెరిగిపోవ డంతో కూడా పిచ్చుకలు తమ సంతాన ఉత్పత్తి సామర్థ్యాన్ని కోల్పోతున్నాయి. ఓవైపు పంటలు పండే భూవిస్తీర్ణం తగ్గి పోవడం, మరో వైపు సాగులో విచ్చలవిడిగా రసాయనాలు, క్రిమిసంహారక మందులు ఉపయోగించడంతో ధాన్యాన్ని, పండ్లను ఆహారంగా తీసుకుంటున్న పిచ్చుక జాతి అంతరించిపో తోందని వివిధ పరిశోధనల్లో స్పష్టమైంది. కాలుష్యం, రేడియేషన్, చెట్లనరికివేత వంటి పరిణామాలతో భూతాపం పెరిగి వాటి మనుగడ ప్రశ్నార్థకంగా మారింది.

#### ● పరిరక్షణకు చర్యలు

పిచ్చుకలకు అనుకూలమైన ఆవాసాలను సృష్టించాలి. పక్షి ఫీడర్లు, నీటి వసతులు ఏర్పాటు చేయాలి. చెట్లపొదలను నాటడం, సాగులో పురుగుమందు వాడకాన్ని తగ్గించడం వంటివి కొంత వరకు వాటి మనుగడకు మేలు చేస్తాయి.

#### ● నేపథ్యం

ఏటా మార్చి 20న ప్రపంచ పిచ్చుకల దినోత్సవం జరుపుకుంటున్నాం. భారతీయ ప్రకృతి పరిరక్షకుడైన మహమ్మద్ దిలావార్ పిచ్చుకల పరిరక్షణ కోసం ఎన్నో ప్రయత్నాలు చేశాడు. నేచర్ ఫర్ సొసైటీ అనే సంస్థను స్థాపించాడు. తద్వారా అనేక రకాలుగా పిచ్చుకలను రక్షించడానికి వీలైన అవకాశాల్ని అందరితోనూ పంచుకున్నాడు. ఈ సందర్భంలో పిచ్చుకల మనుగడ కష్టమైతే మానవుల మనుగడకే ప్రమాదమని గుర్తించిన ప్రపంచదేశాలు అంతరించి పోతున్న పిచ్చుకలను కాపాడుకునేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టాయి.

ఇందులో భాగంగా నేచర్ ఫరెవర్ సొసైటీ ఆఫ్ ఇండియా, ఫ్రాన్స్‌కు చెందిన ఎకో-సిస్ యాక్షన్ ఫౌండేషన్, ఇతర జాతీయ, అంతర్జాతీయ సంస్థల తోడ్పాటుతో అంతర్జాతీయంగా పిచ్చుకల సంరక్షణ దినోత్సవం నిర్వహించాలనే లక్ష్యంతో ఏటా మార్చి 20వ తేదీన పిచ్చుకల సంరక్షణ దినంగా ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. మొట్టమొదటగా ప్రపంచ పిచ్చుకల దినోత్సవాన్ని 2019 మార్చి 20వ తేదీన నిర్వహించారు. ఏటా ఈ రోజున ఒక ప్రత్యేక థీమ్‌తో పిచ్చుకల సంరక్షణపై చైతన్యం తీసుకురావడానికి కృషి చేస్తున్నారు. పిచ్చు కల జీవన విధానం, వాటికి ఉన్న అను కూల వాతావరణ పరిస్థితులు, అవి అంతరించి పోవడానికి గల కారణాలపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. మరో వైపు ప్రపంచంలో ఏటా పిచ్చుకల సంఖ్య తగ్గి పోతుండడంపై ఐక్యరాజ్య సమితి స్పందించింది. ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్సర్వేషన్ ఆఫ్ నేచర్ తయారు చేసిన రెడ్ జాబితాలోకి వాటిని చేర్చింది. దీనిని బట్టి పిచ్చుకల మనుగడ ఏ స్థాయికి పడిపోయిందో అర్థం చేసుకోవచ్చు. దేశంలో పిచ్చుకలను సంరక్షించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని స్వచ్ఛంద సంస్థలు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇప్పటికే ఢిల్లీ, బీహార్ ప్రభుత్వాలు రాష్ట్ర పక్షిగా ప్రకటించాయి.



కరీంనగర్‌లో పిచ్చుకల కోసం చేసిన ఏర్పాట్లు

---

పార్లమెంట్‌లో బిల్లులు ఆమోదం పొందడానికి

## రాజకీయ పార్టీలన్నీ ముందుండాలి

### సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి



రైతుల దీక్షకు సంఘీభావం తెలుపుతున్న చాడ వెంకటరెడ్డి

సిరిసిల్ల టౌన్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం శాసన సభలో ఆమోదించిన ఎస్సీ, బీసీ రిజర్వేషన్ల బిల్లులను పార్లమెంట్‌లో ఆమోదం పొందేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించడానికి అన్ని రాజకీయ పార్టీలు ముందుండాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు. బుధవారం సిరిసిల్ల పట్టణం సీపీఐ జిల్లా కార్యాలయంలో వెంకటరెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎస్సీ, బీసీ రిజర్వేషన్ల బిల్లులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేసి బడుగు బలహీన వర్గాల ప్రజలను సమన్వయం చేయాలన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు, బీసీ రిజర్వేషన్ల బిల్లును ప్రభుత్వం ఆమోదించడంపై సీపీఐ పక్షాన హర్షం వ్యక్తం చేశారు. బీసీ సంక్షేమానికి వారి ఆశయాలు నెరవేరే విధంగా రాజకీయ పార్టీలు కృషి చేయాలన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బోయిని ఆశోక్, జిల్లా కార్యవర్గసభ్యులు మంద సుదర్శన్, మీసం లక్ష్మన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుర్ర రాకేష్, అనిల్ పాల్గొన్నారు.

### రైతుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలి

**ఇల్లంతకుంట :** రైతుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సత్వరమే తీర్చాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామసమీపంలో ఇల్లంతకుంట, తంగళ్ళపెల్లి మండలాలకు చెందిన రైతులు ఎల్ఎమ్ 6 కెనాల్ పనులు పూర్తి చేయాలని చేపట్టిన నిరాహారదీక్షకు ఆయన సంఘీభావం ప్రకటించారు.

## రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ఎల్లారెడ్డిపేట, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాచర్లబొప్పాపూర్‌లోని జ్ఞానదీప్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి గణిత ప్రతిభా పాటవ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చారని పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీనివాస రామానుజన్ గణిత ప్రతిభా పాటవ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు సాయి సృజిత్ రాష్ట్ర స్థాయిలో 4వ స్థానంలో నిలిచారని పేర్కొన్నారు. సాయిరిషిత్ జిల్లా స్థా యి ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో విజేతలకు తెలంగాణ రాష్ట్ర ఆదాయపు పన్ను శాఖ కమిషనర్ జీవన్‌లాల్ లావిడియా చేతుల మీదుగా పతకాలు, ప్రశంసాపత్రాలు అందుకున్నారన్నారు.



పతకాలతో విద్యార్థులు

---

## మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ చేయాల్సిందే..

### రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

తిమ్మాపూర్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ చేయాల్సిందేనని, అందుకోసం ఎంతైకైనా సిద్ధమేనని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మహనీయుల విగ్రహాల ముసుగులు తొలగించాలని డిమాండ్ చేస్తూ జేఏసీ ఆధ్వర్యంలో పదిరోజులుగా చేస్తున్న రిలేనిరాహార దీక్షకు మద్దతుగా ఆయన పాల్గొని సంఘీబావం తెలిపారు. అనంతరం మాట్లాడుతూ విగ్రహాల ఆవిష్కరణకు మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌తో మాట్లాడి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అక్కడ కూడా పరిష్కరం కాని పక్షంలో సీఎంని చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. తాను జిల్లాకు వస్తున్నట్లు ముందస్తుగా జిల్లా పోలీసులకు, అధికార వ్యవస్థకు సమాచారం అందించినా నిర్లక్ష్యంగా ప్రొటోకల్‌ను విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి ఎస్కార్ట్ లేకుండా స్వయంగా ఒక్కడినే ఇక్కడికి వచ్చానని అన్నారు. కరీంనగర్ జిల్లాలో పోలీస్‌వ్యవస్థ ఎంత దౌర్భాగ్యమైన స్థితిలో ఉందో అర్థమౌతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని అవమానంగా భావిస్తున్నా అని మండిపడ్డారు. విగ్రహాల ముసుగు తొలగించేందుకు ఏప్రిల్ నెల వారికి డెడ్‌లైన్ పెడుతున్నట్లు హెచ్చరించారు. విగ్రహాల ఆవిష్కరణ కావల్సిందేనని లేనిపక్షంలో రాష్ట్ర సమస్యగా పరిగణలోకి తీసుకొని ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఆధ్వర్యంలో చట్టపరమైనా చర్యలు తీసుకుంటామని వెంకటయ్య హెచ్చరించారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు దుండ్ర రాజయ్య, మాతంగి శంకర్, సుగుర్తి జగదీశ్వరాచారి, ఎలుక ఆంజనేయులు, మేడి అంజయ్య, వంతడుపుల సంపత్, పార్నంది జలపతి, కోయడ మురళి, శంకర్, తిరుపతిరెడ్డి, గడ్డం అరుణ్, అశోక్ పాల్గొన్నారు




తిమ్మాపూర్‌లో దీక్షకు సంఘీభావం తెలుపుతున్న బక్కి వెంకటయ్య

---

వేములవాడ, ధర్మపురిలో

## వైభవంగా రథోత్సవాలు




వేములవాడ కల్చరల్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): వేములవాడ శ్రీరాజ రాజేశ్వర స్వామి శివకల్యాణోత్సవంలో భాగంగా బుధవారం రథోత్సవం వైభవంగా, కన్నుల పండువగా నిర్వహించారు. స్వామివారలను ప్రత్యేకంగా అలంకరించి రథాల మీద కొలువుదీరిన అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఆలయ ఈవో వినోద్‌రెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించి రథోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీంతో పుర వీధులు మొత్తం భక్తులతో కిక్కిరిసిపోయాయి. రథోత్స వంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ ప్రముఖులు హాజరై డప్పుచప్పుళ్ల, డీజే సౌండ్స్ మధ్య నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ సీనియర్ నేత, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగు మనోహర్‌రెడ్డి మొక్కులు చెల్లించుకున్నారు.

### కొనసాగుతున్న శివకల్యాణోత్సవం

వేములవాడ రాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో నాలుగో రోజు బుధవారం శివకల్యాణోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం 6.30 గంటల నుంచి తీర్థరాజస్వామి పూజ, ఔపాసనము- బలిహరణముతో పాటుగా ఏకాదశ రుద్రహోవనము నిర్వహించారు. సాయంత్రం 3.05 గంటల నుంచి స్వామి వారి రథోత్సవము, సాయంత్రం 4 నుంచి శివమహాపురాణ ప్రవచనము రాత్రి 6.30 గంటలకు ఔపాసనము- బలిహరణము, రాత్రి 8.30 గంటలకు శృంగార వసంతోత్సవము కల్యాణ మండపంలో వైభవంగా నిర్వహించారు.



వేములవాడలో ఎమ్మెల్సీ అంజిరెడ్డితో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### రాజన్న ఆలయంలో ప్రముఖులు..

వేములవాడ రాజరాజేశ్వరస్వామివారిని బీజేపీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. రాజన్న ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ అర్చ కులు స్వస్తితో స్వాగతం పలుకగా బీజేపి సీనియర్ నేత ప్రతాప రామకృష్ణ అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఏఈవో బ్రహ్మన్నగారి శ్రీనివాస్ రాజన్న ప్రసాదాన్ని అందజేశారు. అంతకు ముందు స్వామి వారిని తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ కాత్యాయని దర్శించుకున్నారు.

### ధర్మపురిలో నృసింహుడి..

ధర్మపురి, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి క్షేత్రంలో లక్ష్మీ నృసింహ స్వామి రథోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. స్వామివారల రథాలను పురవీధుల గుండా చింతామణి చెరువు గట్టు వరకు ఊరేగింపు జరిపారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ జక్కు రవీందర్, ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, డీసీ ఎంఎస్ మాజీ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, ధర్మపురి మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సంగి సత్యమ్మ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

**తొమ్మిదో రోజు ఆదాయం:** బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఆలయానికి రూ.3,15,503 ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో సంక టాల శ్రీనివాస్ తెలిపారు. వీటిలో వివిధ రకాల పూజల టిక్కెట్లు విక్రయించగా రూ., 11,208, ప్రసాదాల విక్రయం ద్వారా రూ 84,375, అన్నదానం కోసం భక్తులు రూ.1,19,920 విరాళాలు సమర్పించినట్లు వివరించారు.

**బ్రహ్మోత్సవాల్లో నేడు:** బ్రహ్మోత్సవాల్లో గురువా రం రాత్రి 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి పుష్పయాగం, రాత్రి 9 గం టలకు శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి (యోగ) ఏకాంతోత్సవం ఉంటుంది. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శేషప్ప కళా వేదికపై రాత్రి 6-30 గంటల నుంచి 7-30 వరకు ధర్మపురి పట్టణానికి చెందిన కుమారి సామ శివాని బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన, 7-30 నుంచి 9 గంటల వరకు మద్యాచారి పవన్ కుమార్ బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఉంటుందని ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ తెలిపారు.

### ఎమ్మెల్సీ అంజిరెడ్డి పూజలు

ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమలై అంజిరెడ్డి దంపతులు బుధవారం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే గోదావరి పుష్కరాల కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని అన్నారు.

**మల్యాల:** ఎమ్మెల్సీ అంజిరెడ్డి బుధవారం కుటుంబ సమేతంగా కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.



వేములవాడ స్వామి వారి రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

---

# పంట కోసం పాట్లు

● ట్యాంకర్ ద్వారా పొలాలకు నీరందిస్తున్న రైతు



ట్యాంకర్ ద్వారాబావిలో నీటిని నింపుతూ..

హుజూరాబాద్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): సాగు నీరు అందక పంట ఎండిపోతుండటంతో రైతులు నానా పాట్లు పడుతున్నారు. ట్యాంకర్ల ద్వారా నీటిని తీసుకువచ్చి పొలాలు పారిస్తున్నారు. హుజూరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని దమ్మక్కపేట గ్రామానికి చెం దిన అపరాధ మహేష్, అతని తండ్రి శ్రీనివాస్‌లకు ఐదెకరాల పొలం ఉంది. యాసంగిలో బావుల్లో, బోర్లలో ఉన్న నీటిని చూసి పూర్తి స్థాయిలో నాటు వేశాడు. మెట్ట ప్రాంతం కావడంతో పంట చేతికచ్చే సమయంలో బోర్, బావుల్లో నీరు అడు గంటి పోయాయి. పంటను కాపాడుకు నేందుకు ఎస్సారెస్పీ ఆయకట్టు పక్కన ఉన్న ఓ రైతు వద్ద రూ. 10వేలకు నీటిని కొనుగోలు చేశాడు. ఈ నీళ్లను తనకు ఉన్న ట్రాక్టర్‌కు ట్యాంకర్‌ను ఏర్పాటు చేసుకొని సుమారు 5 కిలో మీటర్ల దూరం నుంచి తీసుకువచ్చి తన బావిలో పోస్తున్నాడు. ఆ నీటిని మోటర్ ద్వారా పొలాన్ని తడుపుతున్నాడు. వారానికి మూడుసార్లు ఇలా చేస్తున్నాడు.. ప్రస్తుతం వరి పంట పొట్ట దశలో ఉంది. మరో 20రోజుల వరకు ఇలానే ట్యాంకర్ల ద్వారా నీరు తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఉందని రైతు అపరాధ మహేష్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. దేవాదుల ప్రాజెక్టుకు చివరి ఊరైన దమ్మక్కపేటకు ఇప్పటి వరకు ఒక చుక్క నీరు రావడం లేదు. ఈ ప్రాజెక్టు నిర్మించి 15 ఏళ్లు అవుతున్న ఏరోజు నీళ్లు రాలే దు. ఇలా చాలా మంది రైతులు పంటలను కాపాడడం కోసం అదనంగా ఖర్చు చేస్తూ ఆర్థికంగా చితికి పోతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పంటలు ఎండిపోయిన రైతులను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



ట్యాంకర్ ద్వారా నీటిని బావిలో నింపుతున్న మహేష్

**పంటలను కాపాడుకునేందుకు అరిగోస పడుతున్నాం**
**అపరాధ మహేష్, రైతు, దమ్మక్కపేట**

యాసంగిలో పంటలు పండుతాయనే ఉద్దేశ్యంతో ఐదెకరాల నాటు వేశాను. పంట చేతికచ్చే సమయంలో బావి, బోర్‌లో నీరు అడుగంటి పోయాయి. ఎస్సారెస్పీ ఆయకట్టు పక్కన ఓ రైతు వద్ద రూ. 10వేలకు నీటిని కొనుగోలు చేశాను. నాకున్న ట్రాక్టర్‌కు ట్యాంకర్‌ను ఏర్పాటు చేసి వారానికి మూడుసార్లు నీటిని తరలించి పంటను కాపాడుకుంటున్నాను. మా ఊరికి దేవాదుల ప్రాజెక్టు ఉప కాలువ ఉన్నా ఒక్కరోజు కూడా నీళ్లు రాలేదు. దేవాదుల నీటి గురించి ఏ ఒక్క ప్రజాప్రతినిధి పట్టించుకోవడం లేదు.

---

## గేట్‌లో ప్రతిభ కనబర్చిన లిఖిత

### జాతీయస్థాయిలో 70వ ర్యాంకు



ఇల్లంతకుంట, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వల్లంపట్ల గ్రామానికి చెందిన దొడ్ల లిఖిత గేట్‌లో జాతీయ స్థాయిలో 70వ ర్యాంకు సాధించింది. ప్రస్తుతం లిఖిత ఢిల్లీలో డీఆర్‌డీఏలో ఉద్యోగం చేస్తోంది. దొడ్ల దేవేందర్, రేఖల చిన్న కుమార్తె అయిన లిఖిత, చొప్పదండిలోని నవోదయలో చదివింది. అనంతరం హైద్రాబాద్‌లోని సెంట్రల్ యూనివర్సిటీలో డిగ్రీ పూర్తి చేసింది.

## 23న తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఎన్నికలు

పెద్దపల్లి టౌన్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ బ్రాహ్మణ సహకార సంక్షేమ సంఘం రాష్ట్ర స్థాయి ఎన్నికలు ఈ నెల 23న రాష్ట్ర అధ్యక్షులు వెన్నంపల్లి జగన్ మోహన్‌శర్మ, ప్రధాన కార్యదర్శి గాడిచర్ల నాగేశ్వర సిద్ధాంతి ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా స్వర్ణగిరి దేవాలయంలో నిర్వహించనున్నట్లు సంఘం రాష్ట్ర కోశాధికారి డా. సముద్రాల విజయ సారథి ప్రకటించారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కోశా ధికారి పదవులకు జరిగే ఎన్నికల్లో సంఘ సభ్యులు విధిగా పాల్గొనా లని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించే ఎన్నికలకు సంఘం సభ్యులు హాజరు కావాలని కోరారు. ఎన్నికల నిర్వహణ అధికారి దేశపతి రాజశేఖర్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

సిరిసిల్ల కలెక్టరేట్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): అగ్ని ప్రమాదంలో ఇళ్లతోపాటు సామగ్రి కాలిపోయిన బాధిత కుటుంబానికి కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అండగా నిలిచారు. ఎల్లారెడ్డిపేట మండలం దేవునిగుట్ట తండా గ్రామానికి చెందిన లైక అనే మహిళకు చెందిన పూరిగుడిసె మంగళవారం రాత్రి విద్యుత్ ప్రమాదంలో కాలిపోయింది. దీంతో ఇంట్లోని వంట సామగ్రితోపాటు బియ్యం, కూలర్, ఇతర సామగ్రి కాలిపొయ్యాయి. తమన ఆదుకోవాలని బాధిత కుటుంబీకులు బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాను కలిసి విన్నవించారు. దీంతో స్పందించిన కలెక్టర్ బాధిత కుటుంబానికి రూ.50వేల చెక్కును అందజేశారు.

## ఘనంగా వీడ్కోలు సమావేశం

గంభీరావుపేట, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దమ్మన్నపేట ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థుకు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు బొయన్నగారి నారాయణ, తాడూరు సంపత్ కుమార్, రాజు, కొమురయ్య, కవిత, విజయశ్రీ తదితరులు విద్యారులు పాల్గొన్నారు.

## ఎల్‌వోసీ అందజేత

ఇల్లంతకుంట, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన కీర్తి రాజు అనే యువకుడికి బుధవారం ఎల్‌వోసీ అందించారు. కిడ్నీలు చెడిపోయి బాధపడుతున్న రాజు పరిస్థితిని కుటుంబీకులు కాంగ్రెస్ నాయకుడు కేతిరెడ్డి నవీన్‌రెడ్డికి వివరించారు. సమస్యను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తేవడంతో రూ.2.5లక్షల ఎల్‌వోసీ ఇప్పించారు. నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాజుకు బుధవారం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుడిసె అయిలయ్యాయాదవ్, నాయకులు కీర్తి వేణు, పసుల కేశవులు,పల్లె రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

## అయ్యప్ప ఆలయంలో పూజలు

ఇల్లంతకుంట, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్పస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన జరిగి మండలం రోజులు పూర్తి అయిన సందర్భంగా కలశాభిషేకం, అష్టాభిషేకం, పడి పూజ తదితర కార్యక్రమాలు చేపట్టారు. పలు గ్రామాల భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గోపాలచారి, రఘు, రవీందర్‌రెడ్డి, భూపతి, ఎల్లారె డ్డి, మోహన్‌రెడ్డి, వెంకన్న, యాదగిరి, చక్రాదర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రామచంద్రం, రవిలతో పాటు ఉన్నికృష్ణన్ శిష్యులు, భక్తులు పాల్గొన్నారు.

## మహాజన సభ

గంభీరావుపేట, మార్చి 19 (ఆంధ్రజ్యోతి) : భారతదేశ వ్యాప్తంగా సహకార సంఘాల్లో 40 కోట్ల మంది సభ్యత్వాలు కల్గిఉన్నారని నాఫ్స్‌కాప్ చైర్మెన్ కొండూరు రవీందర్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో బుధవారం మహాజన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రవీందర్‌రావు మాట్లాడుతూ సహకార సంఘాల ద్వార సంఘ సభ్యుల సహకారంతో 15ఏళ్ళుగా బహుముఖ సేవలు అందిస్తున్నామన్నారు. సెస్ డైరెక్టర్ నారాయణరావు, కొత్తపల్లి సింగిల్‌విండో చైర్మెన్ భూపతి సురెందర్, వైస్ చైర్మెన్ రామాంజనేయులు, డైరెక్టర్లు కృష్టారెడ్డి, రాజవీర్, దేవరెడ్డి, మురళి, రాజిరెడ్డి, భీమ్లా, సీఈవో రాజిరెడ్డి, రైతులు హన్మంతరెడ్డి, లక్ష్మన్, తదితరులు ఉన్నారు.

# నేతన్నలకు నిరాశే..

(5వ పేజీ తరువాయి)

గ్రూప్-3 సంబంధించిన ఉద్యోగులకు నియామక పత్రాలు అందించనున్నట్లు పేర్కొన్నారు.

**టూరిజంపై ఆశలు**

తెలంగాణ ప్రభుత్వం పర్యాటక అభివృద్ధి కోసం నూతన టూరిజం పాలసీని అవిష్కరించినట్లు పేర్కొంది. టూరిజం అభివృద్ధిలో రూ.775 కోట్లు ప్రతిపాదించారు. ఇందులో జిల్లాలో ప్రారంభించి అసంతృప్తిగా మిగిలిన మిడ్ మానేరులోని జల విహారానికి మోక్షం వస్తుందని భావిస్తున్నారు.

**వ్యవసాయ రంగంలో ప్రోత్సహకాలు**

వ్యవసాయ రంగంలో రైతులకు రుణమాఫీ, రైతు భరోసా పథకాలను అందించడంతో పాటు సన్నవడ్లకు రూ 500 బోనస్ చెల్లించడం జరిగిందని పేర్కొన్నారు. అయిల్ ఫాం సాగును ప్రోత్సహించడమే కాకుండా రూ 2 వేల వరకు టన్నుకు అదనంగా లబ్ధి చేకూరే విధంగా ప్రొత్సహం ఇవ్వనున్నట్లు పేర్కోన్నారు. పాడి పశువులు, పశు సంవర్ధక శాఖకు భారీగానే బడ్జెట్ కేటాయించారు.

### పూర్తిస్థాయిలో అమలు చేయాలి..



**- గుంటి వేణు, సీపీఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసన సభలో ప్రవేశ పెట్టిన రూ. 3లక్షల 15వేల కోట్ల బడ్జెట్ పూర్తి స్థాయిలో అమలు జరిగితే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు న్యాయం జరుగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం పట్టుదలతో పనిచేస్తేనే ఈ బడ్జెట్ సార్థకం అవుతుంది. ఈ బడ్జెట్ ద్వారా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పవర్‌లూం పరిశ్రమ ద్వారా వేలాది కార్మికులకు న్యాయం చేయగలగాలి. కార్మికుల ఆత్మహత్యలు ఆపగలగాలి. అదే నిజమైన బడ్జెట్‌గా బావిస్తాం. ఈ బడ్జెట్ ద్వారా న్యాయం జరిగితే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సార్థకం అవుతుంది. కేవలం బడ్జెట్‌ను అంకెల గారడీకే పరిమితం చేస్తే గత ప్రభుత్వాలకు పట్టిన గతే పడుతుంది.

### అన్ని వర్గాలకు సమ న్యాయం చేశారు..



**- సంగీతం శ్రీనివాస్, టీపీసీసీ సభ్యుడు, సిరిసిల్ల**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని సమన్యాయం చేశారు. మహిళలకు, బడుగు, బలహీన వర్గాలకు, హరిజనులు, గిరిజనులు, విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి ఉపయోగపడే బడ్జెట్. రైతు, నేతన్నలను దృష్టిలో పెట్టుకొని ఒక బృహత్తరమైనటువంటి ప్రణాళికతో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన బడ్జెట్. పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లును శాసన సభలో ఆమోదించి ప్రజలు ఆశించిన బడ్జెట్‌ను ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టారు.

### పవర్‌లూం పరిశ్రమకు తగినంత కేటాయింపులు లేవు..



**- పంతం రవి, సీపీఐ సిరిసిల్ల పట్టణ కార్యదర్శి**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం పవర్‌లూం పరిశ్రమకు బడ్జెట్లో తగినంత కేటాయింపులు లేవు. రాష్ట్రంలోని మహిళ స్వయం సహాయక గ్రూపులోని మహిళలకు సంవత్సరానికి రెండు చీరల చొప్పున ఇస్తామని వాటిని సిరిసిల్లలో ఉత్పత్తి చేయిస్తామని తద్వారా కార్మికులకు మెరుగైన వేతనం వచ్చే విధంగా చర్యల చేపడుతామని చెప్పి తీరా బడ్జెట్‌లో కేవలం రూ.371 కోట్లు కేటాయించడం దుర్మార్గం. బడ్జెట్ కేటాయింపుల్లో ప్రభుత్వ విఫలం.

### ప్రజా వ్యతిరేక బడ్జెట్..



**- తోట ఆగయ్య, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎల్లారెడ్డిపేట**

బడ్జెట్ అన్ని వర్గాలను మోసంచేసేలా ఉంది. బడ్జెట్‌లో ఆరు గ్యారంటీలను విస్మరించి నిధుల కేటాయింపులే జరగలేదు. వృద్ధులు, మహిళలు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలపైన బడ్జెట్‌లో ప్రస్తావించలేదు. కులవృత్తులను విస్మరించింది. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ ప్రజావ్యతిరేక బడ్జెట్‌గా మారింది.

### అంకెల గారడీలా ఉంది..



**- వర్దవెల్లి స్వామిగౌడ్, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు**

శాసనసభలో ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడీలా ఉంది. అన్ని రంగాల వర్గాలకు పెద్దపీట వేస్తున్నామని లెక్కల్లో ఊదరగొట్టింది. భారీ స్థాయిలో కేటాయింపులు లెక్కల్లో మాత్రమే కల్పిస్తోంది. బడుగు, బలహీన వర్గాల ఊసే లేదు.

### నిరుద్యోగులకు నిరాశే మిగిలింది..



**- పూర్ణిమ, ప్రైవేటు ఉపాధ్యాయిని, ఎల్లారెడ్డిపేట**

శాసన సభలో ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో నిరుద్యోగుల ప్రస్తావన లేదు. నిరుద్యోగ భృతికి నిధుల కేటాయింపులు చేయలేదు. ఎంతో ఆశతో ఎదురు చూసిన నిరుద్యోగులకు బడ్జెట్ నిరాశే మిగిల్చింది.

### ఉద్యోగులను విస్మరించిన బడ్జెట్..



**- గరుగుల కృష్ణహరి, పీఆర్టీయూ అధ్యక్షుడు, ఎల్లారెడ్డిపేట**

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ఉపాధ్యాయ, ఉద్యోగులను విస్మరించింది. పీఆర్సీ, డీఏలపై ఎలాంటి ప్రస్తావన లేదు. బడ్జెట్‌లో ఉపాధ్యాయ, ఉద్యోగుల సంక్షేమానికి నిధులు కేటాయించలేదు.

### పేదోడికి ఆర్థిక భరోసా ఇవ్వని బడ్జెట్..



**- పడిగెల మానస, మాజీ ఎంపీపీ**

పేదోడికి అర్థిక భరోసా ఇవ్వని బడ్జెట్. బీసీ సంక్షేమానికి నిధులు జనభా ప్రతిపాదికన కేటాయించలేదు. మహిళలను బడ్జెట్‌లో చిన్నచూపు చూశారు. గతంలో ప్రకటించిన పథకాలకు నిధులు లేవు. అంకెల గారడి తప్ప లబ్ది చేకూరే విధంగా లేదు.

### అరచేతిలో వైకుంఠం చూపించిన బడ్జెట్..



**- సిద్దం వేణు, జడ్పీ మాజీ వైస్ చైర్మన్**

మాటలతో ప్రజలను మోసంచేస్తూ అరచేతితో వైకుంఠం చూపించేలా రాష్ట్ర బడ్జెట్ ఉంది. సంక్షేమరంగాన్ని విస్మరించి, అంకెలా గారడీలా ఉంది. ఆరుగ్యారంటీలతో అధికారంలోకి వచ్చినా ఏఒక్క పథకానికి పూర్తిస్థాయిలో నిధులు కేటాయించలేదు. పేదల సంక్షేమాన్ని విస్మరించి, సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వలేదు. విద్య, వైద్యరంగానికి సరిపడా నిధులు కేటాయించలేదు.

### జనరంజకమైన బడ్జెట్..



**- గుడిసె అయిలయ్య యాదవ్, మాజీ ఎంపీపీ, ఇల్లంతకుంట**

ఆర్థికశాఖ మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ జనరంజకంగా ఉంది. సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమప్రాధాన్యత ఇచ్చారు. అన్ని వర్గాల ప్రజలను సంతృప్తిపరిచేలా బడ్జెట్ ఉంది. ప్రతి పౌరుడికి మెరుగైన వైద్యం అందేలా మెడికల్ కాలేజీల ఏర్పాటుకు నిధులు కేటాయించారు. రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చారు. ఇచ్చిన హమీలను తీర్చేలా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయి.

### పేద ప్రజలను విస్మరించిన బడ్జెట్..



**- అల్లాడి రమేష్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు**

రాష్ట్ర ప్రభుత్వం 2025-26 సంవత్సరంనికి గాను ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా పేద ప్రజలను విస్మరించింది. బడ్జెట్‌లో గ్యారంటీలు, ఎన్నికల హామీలతో పాటు, విద్యార్థులకు స్కూటీలు, నిరుద్యోగ భృతి, తులం బంగారం, మహిళలకు 2500, మహాలక్ష్మి, రైతులకు 15,000, రైతు భరోసా 4000ఆసరా, వికలాంగుల పెన్షన్, ఆటో డ్రైవర్‌లకు భృతి, విద్యాభరోసాకు బడ్జెట్లో కేటాయించకుండా పూర్తిస్థాయిలో విస్మరించింది.

### విద్య, వ్యవసాయ రంగాలకు పెద్దపీట..



**- తర్రె ప్రభలత, మాజీ సర్పంచ్, రుద్రంగి**

అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉంది. నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాస్‌లో భాగంగా రూ6వేల కోట్లు కేటాయించడం హర్షనీయం. ఈ బడ్జెట్లో విద్య, వ్యవసాయ రంగానికి భారీ కేటాయింపలతో పెద్దపీట వేయడం సంతోషకరం.

### గిరిజనులను మరిచిన బడ్జెట్..



**- గుగులోతు సురేష్ నాయక్, బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ గిరిజనానికి వ్యతిరేకంగా ఉన్నది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తే ఈ ప్రభుత్వం పూర్తిగా గిరిజనులను మర్చిపోయిందన్నారు. గిరిజనులు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం ఎక్కడా సరిపడ కేటాయింపులు లేవు. బడ్జెట్ జనరంజకంగా ఉంటుందని అనుకుంటే, పూర్తిగా నిరాశే మిగిలింది. భవిష్యత్తులో ఏం అభివృద్ధి చేయబోతున్నారనే దానిపై విజన్ లేదు.

### అన్ని రంగాల అభివృద్ధికి బడ్జెట్ కేటాయింపు



**- ఫిరోజ్ పాషా, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, కోనరావుపేట**

అన్నిరంగాల అభివృద్ధికి పాటుపడే విధంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. విద్య, వైద్య వ్యవసాయానికి పెద్దపీట వేసింది. పథకాల అమలుకు కావాల్సిన బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అన్ని రంగాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాజనకంగా బడ్జెట్ ప్రవేశపెట్టింది.

### అన్ని వర్గాలను మోసం చేసే విధంగా బడ్జెట్..



**- పల్లం అన్నపూర్ణ, బీజేపీ మహిళా జిల్లా అధ్యక్షురాలు**

అన్ని వర్గాలను మోసం చేసే విధంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఏ వర్గానికి కూడా పూర్తిస్థాయిలో న్యాయం జరిగే విధంగా లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల పథకాలకు న్యాయం జరిగే విధంగా బడ్జెట్ రూపొందించలేదు. వ్యవసాయ రంగానికి కొంత మేరకు న్యాయం జరిగేలాఉంది. విద్య, వైద్యానికి సరిపోయే విధంగా లేదు. ప్రాజెక్టులకు కూడా నిధులు కేటాయించలేదు.

### ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్



**- పర్శ హన్మండ్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం బుధవారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉంది. బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి రూ 11.405 కోట్లు, ఎస్టీల సంక్షేమానికి రూ 17.189 కోట్లు, ఎస్సీల సంక్షేమానికి రూ 40.232 కోట్లు కెటాయించి, బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రాదాన్యత ఇచ్చింది. విద్యా, వైద్యం, వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో పెద్దపీట వేసింది.

### బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట..



**- కనమేని చక్రధర్‌రెడ్డి, పార్లమెంట్ కోకన్వీనర్**

శాసన సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వం పెద్దపీట వేసింది. సంక్షేమంతో పాటు అభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చింది. సంక్షేమ పథకాల అమలు కోసం బడ్జెట్ పక్కాగా ప్రణాళిక చేశారు. వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చారు.

### బడ్జెట్‌లో చేనేత,పవర్‌లూంకు అన్యాయం..



**- మూషం రమేష్, సీపీఎం జిల్లా కార్యదర్శి సిరిసిల్ల**

చేనేత పవర్‌లూం రంగానికి రూ.371 కోట్లు మాత్రమే కేటాయించడం అన్యాయం. మహిళా సంఘాల చీరలకే రూ.500 కోట్లు కావాలి, వర్కర్ టూ ఓనర్ పథకానికి రూ.150 కోట్లు కావాల్సి ఉంటుంది. రూ2వేల కోట్లు చేనేత, పవర్‌లూం రంగానికి కేటాయిస్తే అన్ని పథకాలు కొనసాగుతాయి. ఈ బడ్జెట్ నేతన్నలకు అన్యాయం చేసింది. రూ 2వేల కోట్లు కేటాయించాలని పోరాటాలు చేస్తాం.

### విద్యారంగానికి అరకొర నిధులు..



**- మల్లారపు ప్రశాంత్,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి,సిరిసిల్ల**

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరిగింది. విద్యారంగానికి కేటాయించిన రూ 23వేల 108కోట్లు సరిపోవు, రాష్ట్రంలో స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్‌కు రూ8వేల కోట్లు వరకు పెండింగ్‌లో ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ విద్యసంస్థలు, అన్ని కళాశాలలు, వసతిగృహాలు, గురుకులాలు, యునివర్సిటీల అభివృద్ధి కావాలంటే 30 శాతం నిధులను కేటాయించాల్సిఉండేది. విద్యారంగాన్ని ప్రభుత్వం నిర్వీర్యం చేసే విధంగా పనిచేస్తుంది.

### విద్యారంగానికి కేటాయింపులు పెంచాలి..



**-పాకాల శంకర్‌గౌడ్, టీఎస్‌యూటీఎఫ్ నాయకుడు**

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్‌లో విద్యారంగానికి నిధులు తగ్గిపోయాయి. బడ్జెట్‌లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా కేవలం రూ 23వేల 108 కోట్ల నిధులు మాత్రమే కేటాయించారు. వీటిలో యంగ్ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్‌కి రూ.2900 కోట్లు కేటాయింపు జరిగింది. పాఠశాల విద్యకు కేటాయింపులు తగ్గాయి. ప్రభుత్వం విద్యారంగ పరిరక్షణకు ఈ నిధులు సరిపోవు. బడుగుబలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలన్న, పౌష్టికాహారాన్ని అందించాలన్న బడ్జెట్ కేటాయింపులో విద్యారంగానికి నిధులు పెంచాల్సి ఉంది.

### ఇంధన వనరులను ప్రోత్సహించడానికి నిధులు..



**-పాకాల పద్మ, గృహిణి,సిరిసిల్ల**

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్‌లో ప్రత్యామ్నాయ ఇంధన వనరులను ప్రోత్సహించడానికి నిధులను కేటాయింపులు పెంచడం శుభసూచకం, సోలార్, ఎనర్జీగ్రీన్ ఎనర్జీ వినియోగానికి రాయితీలు ప్రకటించాలి, మహిళా సాధికారితకు ఆర్థిక స్వావలంబన ఇందిరా మహిళా శక్తి మిషన్ ద్వారా మహిళాలల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పనకు చర్యలు ప్రారంభించడం హర్షణీయం.

### నేతన్నలను నిరాశపరిచిన బడ్జెట్..



**- కోడం రమణ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి, సిరిసిల్ల**

రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2025-2026 వార్షిక బడ్జెట్ నేతన్నలకు నిరాశను మిగిల్చింది. వ్యవసాయం రంగం తర్వాత అత్యధిక మందికి ఉపాధిని నిస్తున్న చేనేత ,పవర్‌లూం రంగాలకు కేవలం రూ 371 కోట్లు కేటాయించడం అన్యాయం. రాష్ట్రంలో చేనేత, పవర్‌లూం వస్త్రాపరిశ్రమల అభివృద్ధి జరుగాలన్న, కార్మికులకు సరైన ఉపాధి, మెరుగైన వేతనాలు రావాలన్నా ప్రభుత్వ సంక్షేమ పథకాలు కొనసాగించాలన్నా కనీసం రూ 2వేల కోట్ల బడ్జెట్ అవసరం ఉండేది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి బడ్జెట్‌ను సవరించి చేనేత, పవర్‌లూం రంగానికి నిధులు కేటాయించాలి.

### యువతను నిరాశపర్చిన రాష్ట్ర బడ్జెట్..



**- మల్లారపు అరుణ్‌కుమార్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిరిసిల్ల**

శాసనసభలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో యువతను పూర్తిగా విస్మరించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉన్న యూత్ డిక్లరేషన్‌లో భాగంగా రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి,యూత్ కమిషన్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కానీ ఈ బడ్జెట్‌లోనైనా నిరుద్యోగ యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా బడ్జెట్‌లో నిరుద్యోగ భృతికి నిధులు కేటాయిస్తారేమోనని ఆశలు పెట్టుకున్నా అడియాశలు చేశారు.

## సంక్షిప్త సమాచారం

● ఎల్లారెడ్డిపేట : మండలంలోని తిమ్మాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని బాకురుపల్లిలో బీజేపీ కార్యకర్త అరిగెలా సత్తయ్య తండ్రి రాజయ్య ఇటీవల మృతిచెందాడు. ఆయన కుటుంబాన్ని పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డిబోయిన గోపి బుధవారం పరామర్శించారు. తిరుపతి, లక్ష్మారెడ్డి, నరేశ్, గణేశ్, కిరణ్‌నాయక్, ప్రకాశ్, రాజు, ప్రశాంత్, నవీన్‌నాయక్, సతీష్ ఉన్నారు.

● రుద్రంగి : మండల కేంద్రంలోని తూర్పువాడ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మామిడి చెట్లకు కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు... ఈ సందర్భంగా సంఘ సభ్యులంతా కలిసి మామిడి చెట్లకు వేదమంత్రాలతో కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.. కళ్యాణ మహోత్సవంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

● బోయిన్‌పల్లి : మండలంలోని విలాసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొలగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం జరిగింది. విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. పాఠశాలలో సాంఘిక ఉపాధ్యాయురాలుగా పని చేసి ఫిబ్రవరిలో ఉద్యోగ విరమణ పొందిన వసుంధర పీఎస్ రవీంద్ర దంపతులు జిరాక్స్ ప్రింటర్ మిషన్‌ని పాఠశాలకు విరాళంగా అందజేశారు. ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

● ఎల్లారెడ్డిపేట : గ్రామీణ రహదారుల నిర్మాణాలకు ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తోందని ఏఎంసీ చైర్‌పర్సన్ సబేరాబేగం అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం సింగారం గ్రామంలో రూ 10 లక్షల ఈజీఎస్ నిధులతో తలపెట్టిన సీసీ రహదారి నిర్మాణానికి స్థానిక నాయకులతో కలిసి బుధవారం ఆమె భూమి పూజ చేశారు. నర్సయ్య, లక్ష్మారెడ్డి, రాంరెడ్డి, గౌస్, మల్లేశం, బుచ్చాగౌడ్, శ్రీనివాస్, దేవయ్య, గఫార్, హైమద్ పాల్గొన్నారు.

● సిరిసిల్ల టౌన్ : పేద రెడ్డిలను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి రెడ్డి బిడ్డ సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టడంపై హర్షం వ్యక్తం చేశారు. సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, తిరుపతిరెడ్డి, ప్రసాద్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, కమలాకర్‌రెడ్డి, ప్రమోదరెడ్డి, సంయుక్త కార్యదర్శి జలజారెడ్డి, కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

● గంభీరావుపేట : మండలం నర్మాల ఎగువ మానేరు 7వ నంబర్ కాలువ కింద మల్లారెడ్డిపేటలో ఎండిపోతున్న వరి పంటల్లో బుధవారం రైతులు నిరసన వ్యక్తం చేశారు. మానేరు 7వ నంబర్ కాలువ కింద వరి పంటలు వేస్తున్నామని, చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందుతుందనే ఆశతో వరి పంట వేస్తే, పంట చేతికి వచ్చే సమయంలో నీరందడం లేదని రైతులు తెలిపారు.

● రుద్రంగి : మండల కేంద్రంలో తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళా బృందం కళా ప్రదర్శన ఇచ్చారు. కార్యక్రమంలో కళాకారులు గడ్డం దేవయ్య పూడూరు సంజీవ్ అంతర్పుల ఝాన్సీ లావణ్య కిన్నెర శ్రీలత అనుముల శిరీష, తదితరులు పాల్గొన్నారు

# అసెంబ్లీలో బిల్లుల ఆమోదంపై సంబరాలు

ఇల్లంతకుంట, మార్చి 19 (ఆంధ్రజ్యోతి) : ఎస్సీవర్గీకరణకు శాసనసభ ఆమోదం తెలుపడంపై ఎమ్మార్పీఎస్ మండలశాఖ అధ్యక్షుడు మంద రాజు ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి, స్వీట్లను పంపిణీ చేశారు. సావనపెల్లి శంకర్, కాసుపాక సురేష్, బొడ్డు వెంకటేశం, సావనపెల్లి రాకేష్, తడకపెల్లి భూమయ్య, దేవదాస్, రాజేశం, శంకర్, రాములు, మోహన్, బాలరాజు, దొంతి మల్లయ్య, నాయకులు పాల్గొన్నారు.

● సిరిసిల్ల టౌన్ :ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డితో పాటు మంత్రుల చిత్రపటానికి బుధవారం కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు మాట్లాడారు. అనంతరం చిన్నబోనాల బాలికల గురుకుల పాఠశాలలో కుక్కల దాడిలో గాయపడి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలికను కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. కాంగ్రెస్ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, పట్టణ ప్రధానకార్యదర్శి మ్యాన ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళ అశోక్, పీసీసీ మాజీ కార్యదర్శి గడ్డం నర్సయ్య, సిరిసిల్ల అర్బన్ బ్యాంక్ మాజీ వైస్ చైర్మన్ నీలి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

● తంగళ్లపల్లి : మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వేడుకలు జరుపుకున్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు నేరళ్ల నర్సింగం గౌడ్, డైరెక్టర్లు ఆరేపల్లి బాలు పొన్నాల పర్శరాం, ఇట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కటకం రాజశేఖర్, గుగ్గిళ్ళ శ్రీకాంత్,పెద్దూరు తిరుపతి, కోల శంకర్, ఎడ్ల తిరుపతి, సుద్దాల శ్రీనివాస్‌గౌడ్, చుక్క రాజశేఖర్, మునిగేల రాజు, ఆసాని సత్యనారాయణ రెడ్డి, ఎడమల ప్రతాపరెడ్డి, బాస్కర్‌రెడ్డి, చిలక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కాగా, బీసీలకు 42శాతం ప్రాతినిధ్యం కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తూ కాంగ్రెస్ నాయకులు తాడూర్‌లో ముఖ్య మంత్రి, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.



సిరిసిల్లలో సీఎం, మంత్రుల చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు



తిప్పాపూర్‌లో సంబరాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

● వేములవాడ టౌన్ : వేములవాడ పట్టణ కాంగ్రెస్ నాయకులు బుధవారం సంబరాలు జరుపుకున్నారు. మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ తెలంగాణ తల్లి విగ్రహంవద్ద స్వీట్లు పంపిణీ చేసి అక్కడి నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, వైస్‌చైర్మన్ కనికరపు రాకేష్ నాయకులు సంద్రగిరి శ్రీనివాస్, సాగరం వెంకటస్వామి, కూరగాయల కొమురయ్య, నాగుల విష్ణు, అన్నారం శ్రీనివాస్, పల్కం రాజు, అక్కనపల్లి నరేష్ తదితరులు ఉన్నారు.

● వీర్నపల్లి : మండల కేంద్రంలో మందకృష్ణ మాదిగకు, ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ మంత్రులకు, నాయకులకు మండల ఎమ్మార్పీఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం క్షీరాభిషేకం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూత శ్రీను, ఉపాధ్యక్షుడు పని శివ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గద్దరాశి భగవంతం, ఉపాధ్యక్షుడు రాజేష్, యూత్ అధ్యక్షుడు బొంగు తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రమౌళి, పని నర్సింగం, రవీందర్, జోగుల కాంతయ్య, నక్క శ్రీను, ఎమ్మార్పీఎస్ నాయకులు చంద్రయ్య, రాజం, రాజం, శంకర్, దేవ రాజు, దినేష్, సంజీవ్, శంకర్, అశోక్, ఎల్లం, రాజయ్య, రాజెల్లయ్య, దేవరాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

● ముస్తాబాద్ : మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అలాగే అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఎంఆర్‌పీఎస్ నాయకులు కొమ్మెట రాజు, సుంచు మల్లయ్య, కొమ్ము బాలయ్య, బుచ్చయ్య, పెద్దిగారి శ్రీనివాస్, మాదూరి కిషన్, సుంచు బాబు, ఆయాపార్టీల నాయకులు ఎద్దండి నర్సింహారెడ్డి, మెంగని మనోహర్, మల్లేశ్ పాల్గొన్నారు.

● చందుర్తి : మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తర్రె శంకరయ్య, ఆవునూరు రాజు, దుమ్ము రమేష్, లింగంపల్లి బాబు, కట్కూరి ప్రశాంత్, దుమ్ము ఆనందం, చిలుక అంజయ్య, కొమ్ము రమేష్, కుమ్మరి లక్ష్మణ్, లింగంపల్లి శంకర్, లింగంపల్లి బాబు, నేరెళ్ల దేవయ్య, సురేష్, లింగంపల్లి వరకుమార్, గుడిసె నర్సయ్య, గన్నంటి క్రాంతి, ఎస్ నర్సయ్య, పి ద్రావిడ్, గజ కంటి జానుడప్పుల శ్రీకాంత్, గజ కంటి శంకర్, చిలుక రమేష్, నేదురి శంకర్, తాళ్లపెల్లి బాబు, గ్రామ కమిటీ అధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

● కోనరావుపేట : బీసీలకు 42 శాతం రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లుపై నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రారంభించిన నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు పూలమాల వేసి బైక్ ర్యాలీ నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అర్జున్, పాషా, నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, భూషణం, మాజీ ఎంపీటీసీ దేవరకొండ నరసింహాచారి, మంజుల, రవీందర్‌రెడ్డి, ప్రభాకర్, శ్రీనివాస్, దేవరాజు, నారాయణ, సదానందం పాల్గొన్నారు.

● రుద్రంగి : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దయ్యాల నారాయణ ఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకంచేశారు. మండల అధ్యక్షుడు దయ్యాల, మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూం జలపతి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నంద్యాడపు వెంకటేష్, తర్రె మనోహర్, ఎర్రం గంగ నరసయ్య, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గంగ మహేష్ రెడ్డి, మంచె రాజేష్, గండి నారాయణ, ఇపం మహేష్, తర్రె లింగం, దయ్యాల కమలాకర్, చెపాల గణేష్, దాసరి గంగరాజాం, దయ్యాల శ్రీనివాస్, అక్కని పెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

● మండల కేంద్రంలోని కాంగ్రెస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమ్ జలపతి, సామ మోహన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, ఎర్రం గంగనర్సయ్య, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గండి నారాయణ, కేసిరెడ్డి నర్సారెడ్డి, పల్లి గంగాధర్, తర్రె లింగం తదితరులు పాల్గొన్నారు.

● ఎల్లారెడ్డిపేట : మండల కేంద్రంలో కాంగ్రెస్, ఎమ్మార్పీఎస్ నాయకులు వేర్వేరుగా బుధవారం సంబరాలు నిర్వహించారు. స్థానిక పాత బస్టాండు ప్రాంతంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మంద కృష్ణమాదిగ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఏఎంసీ చైర్‌పర్సన్ సబేరాబేగం, కాంగ్రెస్, ఎమ్మార్పీఎస్ నాయకులు నర్సయ్య,లక్ష్మారెడ్డి, గౌస్, శ్రీనివాస్‌రెడ్డి, రాంరెడ్డి, శ్రీనివాస్, బాబు, రామచంద్రం, గిరిధర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, రాజేందర్, శ్రీకాంత్‌రెడ్డి, బుచ్చాగౌడ్, గోపాల్, రాములు, దేవానందం, నర్సయ్య, లక్ష్మణ్, శరవింద్, నర్సయ్య, దేవయ్య, కనకరాజు, తిరుపతి, బాలరాజు, శంకర్, సామ్యూల్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.